News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 05 | సంచిక :170 | ఖమ్మం | మంగళవారం, జూలై 28, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# కోర్టులనే ధిక్కరిస్తారా!?



## హైడ్రా కమిషనర్‌ను తొలగించండి

### పదేపదే కోర్టు ఉల్లంఘనలకు పాల్పడడంపై ఆగ్రహం

### ఇలాంటి వ్యక్తి అదే పోస్టులో కొనసాగడం సరికాదు

### లోతుకుంట భూముల వ్యవహారంపై హైకోర్టు విచారణ

### కోర్టులంటే గౌరవం ఉందంటూ రంగనాథ్ క్షమాపణలు

**హైదరాబాద్ విపత్తు ప్రతిస్పందన, ఆస్తుల పరిరక్షణ ఏజెన్సీ కమిషనర్ ఏవీ రంగనాథ్ వైఖరిపై తెలంగాణ ఉన్నత న్యాయస్థానం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు ప్రభుత్వానికి కీలక ఆదేశాలు జారీ చేసింది. మల్కాజ్‌గిరి మండలం లోతుకుంటలోని వివాదాస్పద భూముల్లో కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించి కూల్చివేతలకు పాల్పడ్డారన్న పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు, చట్టాన్ని, కోర్టు ఆదేశాలను పదేపదే ధిక్కరించడంపై మండిపడింది. ఈ క్రమంలో హైడ్రా సారథ్యం నుంచి రంగనాథ్‌ను వెంటనే తప్పించి, ఆయన స్థానంలో ఐజీ స్థాయి కలిగిన ఐపీఎస్ అధికారిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించడం రాజకీయ, పరిపాలనా వర్గాల్లో సంచలనంగా మారింది.**

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆయన్ను హైడ్రా కమిషనర్ పోస్టు నుంచి తప్పించాలని సీఎస్‌ను ఆదేశించింది. రంగనాథ్‌పై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని ఉన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. కోర్టులను ఆశ్రయించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంటుందని పేర్కొంది. ఉన్నతాధికారిగా ఉన్న రంగనాథ్.. కోర్టు ఉత్తర్వులను ఇన్నిసార్లు ధిక్కరించడం సరికాదని ఆక్షేపించింది. మల్కాజిగిరి పరిధిలోని లోతుకుంట భూములకు సంబంధించి గతంలో ఉన్నత న్యాయస్థానం ఆదేశాలను హైడ్రా ఉల్లంఘించిందంటూ శాంతా శ్రీరాం కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది హైకోర్టు ఆదేశాలు ఉన్నా.. ఫెన్సింగ్‌ను హైడ్రా సిబ్బంది తొలగించారని పేర్కొంది. ఒకే పిటిషన్‌కు సంబంధించి పలుమార్లు కోర్టు ఉత్తర్వులను హైడ్రా కమిషనర్ ధిక్కరించడం నేరమని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో కోర్టుకు ఆయన

వివరాలు 2లో..

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు సర్కార్ అండ?

- న్యాయపరమైన పోరాటానికి సిద్ధం అవుతున్న ప్రభుత్వం
- న్యాయ కోవిదులతో చర్చించి అప్పీల్ చేసే అవకాశం
- హైడ్రాను రద్దు చేయాలని బీజేపీ డిమాండ్



హైడ్రా చీఫ్ ఎ.వి.రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. హైడ్రా చీఫ్ రంగనాథ్‌కు మద్దతుగా ప్రభుత్వం నిలవాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ అంశంలో లీగల్ ఒపీనియన్ తీసుకోవాలని ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దీంతో తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ్ కుమార్‌ను న్యూఢిల్లీ

వివరాలు 2లో..

## రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు

### బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



వరుస వివాదాల నేపథ్యంలో హైకోర్టు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను తొలగించాలని చీఫ్ సెక్రటరీకి ఆదేశాలు జారీ చేయడంపై బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. ఇది ప్రభుత్వ వైఫల్యమేనని అన్నారు. రంగనాథ్ మీదున్న 63 కోర్టు ధిక్కరణలపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఉన్నత న్యాయ స్థానం ఇన్ని ఉల్లంఘలనకు పాల్పడుతున్న అధికారిని ఇంకా కొనసాగిస్తే రూల్ ఆఫ్ లా అదుపు తప్పుతుందని, రంగనాథ్ స్థానంలో

వివరాలు 2లో..



## ఉభయసభల్లో గందరగోళం

- పార్లమెంటులో కొనసాగిన ప్రతిష్టంభన
- మోడీ, అమిత్ షాల క్షమాపణలకు పట్టు
- గందరగోళం మధ్యే పేపర్ లీకేజ్ సవరణ బిల్లు
- బిల్లును ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్
- బిల్లు ప్రాధాన్యం దృష్ట్యా చర్చకు అనుమతించిన స్పీకర్
- విపక్ష సభ్యుల ఆందోళనతో సభ వాయిదా
- ఆందోళనల నడుమే లోక్‌సభ వాయిదా
- పేపర్ లీకుల బిల్లుపై సభలో నేడు చర్చ

పార్లమెంట్ ఉభయసభల్లో గందరగోళం కొనసాగింది. విద్యార్థులపై కేసులు ఎత్తివేత మొదలు, లాఠీఛార్జికి నిరసనగా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఉభయ సభల్లో సభ్యులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. గందరగోళం మధ్యే ప్రభుత్వం పేపర్ లీకేజీల సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టింది. దీనిపై మాట్లాడేందుకు స్పీకర్ ఆహ్వానించినా విపక్షాలు ముందుకు రాలేదు. నీట్-యూజీ సహా పలు పోటీ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీలు, అక్రమాలపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వ్యక్తమైన వేళ పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగేసింది. ఇప్పటికే అమల్లో ఉన్న 2024 చట్టాన్ని మరింత కఠినతరం చేస్తూ యాంటీ పేపర్ లీక్(సవరణ) బిల్లును సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది.

వివరాలు 2లో..

## కేంద్రం హామీలు బుట్టదాఖలు

- కేసుల ఎత్తివేతపై కదలిక లేని ఉత్తర్వులు
- ఇలాగే వ్యవహరిస్తే మళ్లీ ఆందోళనలు
- న్యాయసాయం కోసం సాక్షి ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్
- కాక్రోచ్ జనతాపార్టీ నేతల వెల్లడి

నిరసనకారులపై పోలీసు చర్యలు కొనసాగుతున్నాయని, కేసుల ఉపసంహరణపై కేంద్రం తమకు ఇచ్చిన మాటను ఉల్లంఘిస్తోందని 'కాక్రోచ్ జనతా పార్టీ' ఆరోపించింది. మళ్లీ దేశవ్యాప్త నిరసనలు ప్రారంభిస్తామని హెచ్చరించింది. కేంద్ర విద్యశాఖ మంత్రిగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత సీజేపీ తన నిరసనను విరమించింది. కేంద్రంతో చర్చల సమయంలో విద్యార్థులపై కేసులు ఎత్తివేతపై కేంద్రం అంగీకరించిందని సీజేపీ చెబుతోంది. కేసులు విత్ డ్రా చేయకుపోతే నేటి నుంచి మళ్లీ ఉద్యమిస్తామని హెచ్చరించారు. నిరసనకారులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని, అదుపులోకి తీసుకున్న విద్యార్థులను విడుదల చేయాలని మరియు వాలంటీర్లపై నిఘా, వేధింపులను ఆపాలని సీజేపీ

వివరాలు 2లో..

## మాజీ ఎమ్మెల్యే పెద్దికి కేసీఆర్ పరామర్శ

### ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ సీఎం

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించేందుకు ఎర్రవెల్లిలోని నివాసం నుండి బయలుదేరి హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి చేరుకున్నారు. కేసీఆర్ యశోద

వివరాలు 2లో..



## సింగరేణిని భ్రష్టు పట్టించిన కేసీఆర్

### కాంగ్రెస్ వచ్చినా మారని పరిస్థితి

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు



గత బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి తీవ్ర నష్ట చేకూర్చిందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా సింగరేణి మెరుగుపడటం లేదని వ్యాఖ్యానించారు. కేంద్రం 49 శాతం, తెలంగాణ ప్రభుత్వం 51 శాతం

వివరాలు 2లో..

## కృష్ణా జలాల్లో వాటాకు ఏపీ డిమాండ్

### బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పును సవాల్ చేసిన ఏపీ

### విచారణను సెప్టెంబర్‌కు వాయిదా వేసిన సుప్రీం

కృష్ణా జలాల్లో వాటాకు సంబంధించి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పును సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం కేసును పరిశీలించింది. సుదీర్ఘ విచారణ చేయాల్సి ఉన్నందున.. ఈ కేసును ప్రత్యేక బెంచ్ ముందు విచారణకు నివేదిస్తామని వెల్లడించింది. అనంతరం తదుపరి

వివరాలు 2లో..



## క్షీణిస్తున్న అమెరికా.. ఎయిర్‌డిఫెన్స్ మిస్సైల్స్!!

### తాత్కాలికంగా యుద్ధం వాయిదా పేరుతో వెనుకడుగు



ఇరాన్‌పై మరింత విస్తృత స్థాయి దాడులు నిర్వహించాలన్న ప్రణాళికలను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాయిదా వేశారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. పశ్చిమాసియాలో తమకున్న వైమానిక రక్షణ క్షిపణులు తగ్గిపోతున్నట్లు పెంటగాన్ అధికారులు హెచ్చరించిన నేపథ్యంలో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం ఒకవేళ ఇరాన్‌పై విస్తృత దాడులకు పాల్పడితే పేట్రియాట్ యాంటీ మిస్సైల్ ఇంటర్‌సెప్టర్లు తగ్గిపోతాయని, అప్పుడు అమెరికా సైనికులు,

వివరాలు 2లో..

## తెరుచుకోనున్న హర్మూజ్ జలసంధి

### ఇరాన్, ఒమన్ మధ్య సాగుతున చర్చలు

### టెహ్రాన్ వెళ్లిన ఒమన్ ప్రతినిధుల బృం

### ఇరాన్ వాణిజ్య నౌకపై ఉక్రెయిన్ దాడి

### నావికుడు మృతి, మరొకరికి గాయాలు

### ప్రతీకారం తీర్చుకుంటామన్న టెహ్రాన్

ప్రపంచ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని మళ్లీ తెరిచే అంశంపై ఇరాన్, ఒమన్

వివరాలు 2లో..

## మాజీ ఎమ్మెల్యే పెద్దికి కేసీఆర్ పరామర్శ

మొదటిపేజీ తరువాయి..

ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని, ఆయనకు అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. పెద్ది కుటుంబసభ్యులకు కేసీఆర్ మనోధైర్యాన్ని అందించారు. కేసీఆర్ వెంట బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు. రెండు రోజుల క్రితమే యశోద హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు చేయించుకున్న పెద్దికి ఆదివారం హనుమకొండలోని ఇంట్లో ఉదయం 7 గంటలకు తీవ్రమైన గుండెపోటు రాగా.. ఆయన భార్య స్వప్న వెంటనే దగ్గరలోని రోహిణి హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. కార్డియాలజిస్ట్ మమతారెడ్డి నేతృత్వంలో వైద్యుల బృందం వేగంగా స్పందించి అత్యవసర వైద్యం అందించారు. అత్యవసర సీపీఆర్ అనంతరం మెరుగైన వైద్యం కోసం పెద్ది సుదర్శన్ రెడ్డిని గ్రీన్ ఛానల్ ద్వారా హైదరాబాద్‌లోని యశోద దవాఖానకు తరలించారని తెలిసిందే.



## సింగరేణిని భ్రష్టు పట్టించిన కేసీఆర్

మొదటిపేజీ తరువాయి..

వాటాతో సింగరేణి కొనసాగుతోందని కేంద్ర మంత్రి తెలిపారు. దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు కంపెనీ సింగరేణి అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సింగరేణి నుంచి కర్ణాటక, ఏపీ, మహారాష్ట్ర, ఎన్‌టీపీసీ కి బొగ్గు సరఫరా అవుతుందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్.. సింగరేణికి తీరని ద్రోహం చేశారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి ఆదాయానికి గత ప్రభుత్వం గండికొట్టిందని ఆరోపించారు. రాజకీయ వేదికలకు సింగరేణిని వాడుకున్నారంటూ బీఆర్ఎస్, కేసీఆర్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వింత ప్రవర్తన, మొండి వైఖరి వల్లే సింగరేణి సంస్థ తీవ్రంగా నష్టపోయిందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2014లో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా బొగ్గు గనులను పారదర్శకంగా వేలం పాట ద్వారా కేటాయించాలని ఆదేశించినప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేలం పాటల్లో పాల్గొనకుండా నిర్లక్ష్యం వహించిందన్నారు. నూతన బొగ్గు బ్లాకులు లభించక, ఆదాయ మార్గాలు మూసుకుపోయి సింగరేణి వెనుకబడిపోవడానికి కేసీఆర్ ద్రోహమే కారణమని ఆయన ఆరోపించారు. సంస్థను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని, గతంలో కేంద్రం ఇచ్చే రూ. 525 కోట్ల నిధులను సక్రమంగా వినియోగించుకోలేకపోయారని విమర్శించారు. 2015లోనే ఒడిశాలోని నైని కోల్ బ్లాక్‌ను కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కేటాయించినప్పటికీ, నాటి కేసీఆర్ ప్రభుత్వం ఒడిశా ముఖ్యమంత్రితో కనీసం మాట్లాడలేదని కిషన్ రెడ్డి గుర్తుచేశారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు సర్కార్ అండ?

మొదటిపేజీ తరువాయి..

పంపించారు. అలాగే గతంలో కోర్టు ధిక్కారణ పిటిషన్లను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు. హైకోర్టు తీర్పు కాపీ అందిన తర్వాత.. సింగిల్ బెంచ్ తీర్పుపై డివిజన్ బెంచ్‌కు వెళ్లాలని యోజనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. లోతుకుంట భూముల కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్‌పై సోమవారం తెలంగాణ హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని తెలంగాణ హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని పేర్కొంది. ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని ఇంకా అదే పోస్టులో కొనసాగించడం సరికాదని అభిప్రాయ పడింది. ఆయన్ని తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని ఈ సందర్భంగా తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో న్యాయ సలహాలు తీసుకుని ముందుకు వెళ్లాలని ప్రభుత్వం యోచిస్తోందని సమాచారం. ఇదిలావుంటే హైదరాడ్రాను రద్దు చేయాలని బిజెపి డిమాండ్ చేసింది. రాష్ట్రంలో హైడ్రాను నిషేధిస్తే పేదల ఇళ్లు సురక్షితంగా ఉంటాయని తెలంగాణ బీజేపీ చీఫ్ ఎన్. రాంచందర్ రావు అన్నారు. హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్‌ను తొలగించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ఈ అంశంపై సోమవారం ఆయన స్పందించారు. ఈ తీర్పు సీఎం రేవంత్ రెడ్డికి చెంపపెట్టులాంటిదని అభివర్ణించారు. రంగనాథ్‌ను బలిపశువు చేశారని చెప్పారు. రేవంత్, ఎంఐఎం కనుసన్నల్లో హైడ్రా నడిచిందని విమర్శించారు. ఫాతిమా కాలేజీ, బడాబాబుల జోలికి హైడ్రా వెళ్లడంలేదని గుర్తు చేశారు. తొలి నుంచి పేదల ఇళ్లే హైడ్రా టార్గెట్ చేసిందని మండిపడ్డారు. హైడ్రాను రద్దు చేయాలని ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి సర్కార్‌ను టీబీజేపీ చీఫ్ రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. ఆయన్ని తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని తెలంగాణ హైకోర్టు పేర్కొంది. కోర్టు ఆదేశాలను ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు స్వాగతించాయి.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి చెంపపెట్టు

మొదటిపేజీ తరువాయి..

ఐజీ స్థాయి అధికారిని నియమించాలని హైకోర్టు తెలిపిందన్నరు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. హైకోర్టు తీర్పు రేవంత్ రెడ్డికి చెంపదెబ్బలాంటిదన్నారు. రేవంత్ రెడ్డికి ఏ మాత్రం కూడా తెలంగాణను పరిపాలించే నైతిక అర్హత లేదని ఇవాళ హైకోర్టు ఇచ్చిన తీర్పు ద్వారా తేలిపోయింది. లక్షమంది పోలీసులున్న ఈ రాష్ట్రంలో హోంమంత్రి అయిన సిఎం హైకోర్టు స్థానిక పోలీసులెవరూ కూడా తెలంగాణ ప్రజల ధన, మాన, ప్రాణాలను కాపాడలేరు. అందుకు ఆర్మీ అధికారులను ఆదేశించింది.. అంటే అసలు మీకు ఇక నైతిక హక్కు ఎక్కడుందని ప్రశ్నించారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం కూల్చివేతల ప్రభుత్వం. విధ్వంసకర ప్రభుత్వం. లగచర్లలో, వెలుగుమట్లలో నాశనం చేశారు. సున్నం చెరువు పేరుతో, బహదూర్ గూడ పేరుతో, లోతుకుంటలో ఎక్కడ చూసినా విధ్వంసమే. ఆ విధ్వంసం చేస్తూనే మరోవైపు పేదల భూములను మీ సొంత సోదరులు, మీ కాంగ్రెస్ పార్టీ నాయకులంతా కబ్జాలు చేస్తున్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు.

# కోర్టులనే ధిక్కరిస్తారా!?

మొదటిపేజీ తరువాయి..

హాజరుకావాలని ఆదేశించింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ జోక్యం చేసుకుని దీనిపై పూర్తిస్థాయిలో అఫిడవిట్ దాఖలు చేస్తామని తెలిపారు. అఫిడవిట్‌లో రంగనాథ్ క్షమాపణ కోరారు. కోర్టుల పట్ల పూర్తిస్థాయి నమ్మకముందని పేర్కొన్నారు. లోతుకుంట సర్వే నంబర్ 1, 2లో ఉన్న 40 ఎకరాల భూమిలోకి వెళ్లలేదని తెలిపారు. దీనిపై స్పందించిన హైకోర్టు.. రంగనాథ్‌పై 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు ఉన్నాయని, దీనికి కారణమేంటని ప్రభుత్వం తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. ఈ క్రమంలో రంగనాథ్‌ను తొలగించాలని పేర్కొంటూ.. ఆయన స్థానంలో మరొకరిని నియమించాలని ఆదేశించింది. లోతుకుంట భూముల వ్యవహారానికి సంబంధించి తెలంగాణ హైకోర్టులో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. హైడ్రా కమిషనర్ పదవి నుంచి రంగనాథ్‌ను తొలగించాలంటూ.. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేసింది. సెక్రటరీ ర్యాంక్ స్థానంలో ఉన్న ఉన్నతాధికారి.. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించడం ఏ మాత్రం సమంజసం కాదని ధర్మాసనం పేర్కొంది. అర్హత కలిగిన అధికారిని హైడ్రా కమిషనర్‌గా నియమించాలని హైకోర్టు సూచించింది. 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై ఆగ్రహం వ్యక్తం చేసిన న్యాయస్థానం.. లోతుకుంట ప్రైవేటు భూములపై హైడ్రా జోక్యాన్ని తప్పుబట్టింది. హైడ్రా కమిషనర్‌గా రంగనాథ్ కొనసాగితే రూల్ ఆఫ్ లా తప్పుతుందని పేర్కొంది. ఇన్ని ఉల్లంఘనలకు పాల్పడుతున్న అధికారిని ఇంకా అదే పోస్టులో కొనసాగించడం సరికాదని.. రంగనాథ్‌ను తొలగించడం తప్ప మరో ఆప్షన్ లేదని తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ కేసు విచారణ సందర్భంగా హైకోర్టుకు హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్షమాపణలు తెలిపారు. కోర్టులు, న్యాయ వ్యవస్థపై తనకు ఎంతో నమ్మకం ఉందని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. అలాగే లోతుకుంట సర్వే నంబర్లు 1, 2 పరిధిలోని 40 ఎకరాల భూమిలోకి హైడ్రా బృందం వెళ్లలేదని కోర్టుకు వివరించారు. ఈ విషయంలో పిటిషనర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని కూడా రంగనాథ్ తన అఫిడవిట్‌లో తెలిపారు.

# ఉభయసభల్లో గందరగోళం



మొదటిపేజీ తరువాయి..

దీనిని ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ సభ ముందుంచారు. ఈ సవరణల ద్వారా నిందితులకు కఠిన శిక్ష విధించడం సహా వేగవంతమైన దర్యాప్తు, నిర్దిష్ట కాలవ్యవధిలో విచారణ పూర్తయ్యేలా నిబంధనలను రూపొందించారు. ఇకపై ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి, రోజువారీ విచారణల తో కేసులను 90 రోజుల్లో పూర్తిచేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టం ప్రకారం మూడు నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. కొత్త బిల్లులో దానిని గరిష్ఠంగా పదేళ్లకు పెంచారు. దీంతో పాటు ఇప్పటివరకు గరిష్ఠంగా రూ.10 లక్షలుగా ఉన్న జరిమానా.. నూతన చట్టంలో రూ.10 కోట్లకు పెరగనుంది. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై ఇప్పటివరకు



కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టేవి. కానీ ఇకపై ఇలాంటి అక్రమాలపై స్పెషల్ టాస్క్ ఫోర్స్(ఎస్‌టీఎఫ్) ప్రత్యేక దర్యాప్తు చేపట్టనుంది. ఇప్పటివరకు దర్యాప్తు పూర్తి చేసేందుకు నిర్దిష్ట గడువు ఉండేది కాదు. కొత్త బిల్లు ప్రకారం.. రెండు నెలల్లోనే విచారణ పూర్తిచేయడం తప్పనిసరి కానుంది. పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు కానున్నాయి. రోజువారీ విచారణలో భాగంగా కేసులను మరింత వేగంగా పరిష్కరించనున్నారు. కొత్త బిల్లు ప్రకారం.. కేసు నమోదయ్యాక మూడు నెలల్లో తీర్పును వెలువరించాలి. హైకోర్టులో అప్పీల్ దాఖలు చేసుకునేందుకు 30 రోజుల గడువు నిర్ణయించారు. అప్పీల్‌పై కూడా 90 రోజుల్లోనే తీర్పు ఇవ్వాల్సి ఉంటుంది. పరీక్షల్లో పారదర్శకతను పెంచడం సహా ప్రశ్నపత్రాల లీకేజీలను పూర్తిగా అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల పలుమార్లు చెప్పారు. నయా టెక్నాలజీ ద్వారా పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం సహా సాంకేతిక సంస్కరణలు, దీర్ఘకాలిక నిర్మాణాత్మక మార్పులపై సిఫార్సులు చేసేందుకు నందన్ నీలేకణి ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో ఓ ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసింది కేంద్రం. దీంతో పాటు కేంద్ర విద్యాశాఖ లోనూ మార్పులు చోటుచేసుకున్నాయి. నూతన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ప్రహ్లాద్ జోషి.. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను బలోపేతం చేస్తామని చెప్పారు. కాగా.. పరీక్షల అక్రమాలపై కేంద్రం ఇప్పటికే పాలనాపరమైన చర్యలు ప్రారంభించింది. జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ)లో 47 మంది అధికారులను తొలగించినట్లు సమాచారం. అలాగే పరీక్షల నిర్వహణ విధానంలో మార్పులు, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థలో సంస్కరణలు, సాంకేతిక భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ నేడు ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. విపక్షాల ఆందోళనల నడుమే ఈ బిల్లు సభ ముందుకు వచ్చింది. అనంతరం లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. ఈ బిల్లుపై సూచనలను మధ్యాహ్నం ఒంటిగంటల వరకు సమర్పించవచ్చని స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు తెలిపారు. అలా సవివర చర్చకు తగిన సమయం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ బిల్లు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైందని, దీనిపై చర్చ నుంచి సభ దృష్టి మళ్లకుండా చూడాలని విపక్షాలకు సూచించారు. మరోవైపు, ఈ బిల్లుపై ప్రతిపక్షాలు విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి. ఇదంతా పైపై మెరుగు అని మండిపడ్డాయి. అదే సమయంలో ధర్మేంద్ర ప్రధాన్‌కు పార్లమెంట్‌లో ఘన స్వాగతం పలకడాన్ని తప్పుపట్టాయి. జులై 20న 'చలో సంసద్' పేరిట చేపట్టిన నిరసనల్లో విద్యార్థులపై లాఠీఛార్జి చేయడాన్ని ఖండించాయి. దానిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని విపక్ష నేతలు డిమాండ్ చేశారు. నీట్ సహా పలు పరీక్షల పేపర్‌లు లీక్ కావడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతోన్న సంగతి తెలిసిందే. దాంతో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే కేంద్రం తాజా బిల్లును తీసుకొచ్చింది.

విపక్షాల ఆందోళనల నడుమ లోక్‌సభ మంగళవారానికి వాయిదా పడింది. పేపర్ లీకులకు పాల్పడే వారికి కఠిన శిక్షలు విధించేలా 2024 నాటి ప్రవేశ పరీక్షల (అక్రమ పద్ధతుల నివారణ) చట్ట సవరణ బిల్లు ఇవాళ లోక్‌సభ ముందుకు వచ్చినా.. బిల్లుపై చర్చించడం సాధ్యం కాలేదు. ఓ వైపు విపక్షాల ఆందోళనలు కొనసాగుతుండగానే.. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ సోమవారం ఉదయం ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. తిరిగి సభ ప్రారంభమైన వెంటనే.. ప్రతిపక్ష సభ్యులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సభను అడ్డుకున్నారు. దీంతో మరోసారి స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 5 గంటలకు వాయిదా వేశారు. ఆ తర్వాత కూడా చర్చ చేపట్టకుండా విపక్షాలు అడ్డుకున్నాయి. ఈ క్రమంలో సభను నేటికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. పేపర్ లీక్ బిల్లు (సవరణ) చర్చకు రాకుండా విపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు విమర్శించారు. ఈ బిల్లుపై సభలో మంగళవారం చర్చించి.. అనంతరం ఓటింగ్ నిర్వహించనున్నారు.

## శాంతియుత నిరసనలు తెలిపే హక్కు ఉంది

మొదటిపేజీ తరువాయి..

వ్యక్తం చేస్తున్నారనే కారణంతో పోలీసు బలప్రయోగానికి పాల్పడకూడదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. జూలై 20న 'సంసద్ చలో' కార్యక్రమంలో భాగంగా నీట్ పేపర్ లీక్ కేసుపై న్యాయం కోరుతూ విద్యార్థులు నిర్వహించిన నిరసన సందర్భంగా పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనపై స్వతంత్ర విచారణ జరపాలని కోరుతూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు రాజ్యాంగబద్ధ హక్కులపై కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును పౌరులకు కల్పించిందని పేర్కొంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో తమ అభిప్రాయాలను శాంతియుతంగా వ్యక్తం చేసే స్వేచ్ఛ ప్రతి పౌరుడికి ఉందని స్పష్టం చేసింది. అలాగే, కేవలం నిరసన జరుగుతోందనే కారణంతోనే లాఠీచార్జ్ లేదా బలప్రయోగాన్ని సమర్థించలేమని కోర్టు వ్యాఖ్యానించింది. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగంపై స్వతంత్ర విచారణ జరపాలని పిటిషనర్లు కోరారు. ఈ ఘటనలో పోలీసులు అనుసరించిన విధానంపై ప్రశ్నలు లేవనెత్తుతూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత నిరసనలు ప్రజల ప్రాథమిక హక్కుల్లో భాగమని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసనలు ఒక ప్రజాస్వామ్య మార్గమని, అలాంటి సందర్భాల్లో చట్టాన్ని అమలు చేసే సంస్థలు కూడా రాజ్యాంగబద్ధ హక్కులను గౌరవిస్తూ వ్యవహరించాలని అభిప్రాయపడుతున్నారు. సుప్రీంకోర్టు తాజా వ్యాఖ్యలు నిరసన హక్కు, పోలీసుల చర్యల పరిమితులపై మరోసారి దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి.

## త్వరలో ప్లాస్టిక్ కరెన్సీ..

మొదటిపేజీ తరువాయి..

బ్యాంక్ (ఆర్బీఐ) చేసిన ప్రతిపాదనకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సోమవారం లోక్‌సభలో ఒక లిఖితపూర్వక సమాధానంలో వెల్లడించారు. ఈ ప్రయోగాల్లో భాగంగా రూ. 10, రూ. 20 డినామినేషన్లలో వంద కోట్ల చొప్పున పాలిమర్ నోట్లను ఆర్బీఐ జారీ చేయనుంది. భారతీయ



వాతావరణ పరిస్థితుల్లో ఈ నోట్ల మన్నిక, పనితీరును పరిశీలించడమే ఈ క్షేత్రస్థాయి పరీక్షల ప్రధాన ఉద్దేశం. ఈ ప్రయోగాలు విజయవంతమైతేనే, వీటిని దేశవ్యాప్తంగా విస్తృత స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడంపై తుది నిర్ణయం తీసుకుంటారు. అయితే, ప్లాస్టిక్ పాలిమర్ నోట్లను ప్రవేశపెడుతున్నంత మాత్రాన ప్రస్తుతం చలామణిలో ఉన్న కాగితపు నోట్లను రద్దు చేసే ప్రతిపాదన ఏదీ లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. కాగితపు నోట్లతో పాటే పాలిమర్ నోట్లు కూడా సమాంతరంగా చెలామణిలో ఉంటాయని మంత్రి వివరించారు. సాధారణ కాగితపు నోట్లతో పోలిస్తే పాలిమర్ నోట్లు ఎక్కువ కాలం మన్నిక కలిగి ఉంటాయని, ఇవి సులభంగా పాడవవని ఆర్బీఐ పేర్కొంది. ముఖ్యంగా తక్కువ విలువ కలిగిన నోట్లు త్వరగా చిరిగిపోతుండటంతో, వాటిని తరచూ మార్చాల్సి వస్తోంది. పాలిమర్ నోట్ల వినియోగం వల్ల ముద్రణ మరియు నిర్వహణ ఖర్చులు గణనీయంగా తగ్గుతాయని ప్రభుత్వం భావిస్తోంది.

మొదటిపేజీ తరువాయి..

## కేంద్రం హామీలు బుట్టదాఖలు

మొదటిపేజీ తరువాయి..

డిమాండ్ చేసింది. నిరసనకారులపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం ఇచ్చిన హామీని ఉల్లంఘిస్తోందని సీజేపీ ప్రతినిధి అశుతోష్ రాంకా ఎక్స్‌లో ఆరోపించారు. బీహార్, బెంగాల్‌లలో వందలాది విద్యార్థులను అరెస్ట్ చేస్తున్నారని, ఢిల్లీ, ఇతర రాష్ట్రాల్లో వందలాది మందిపై నిఘా ఉంచి వేధిస్తున్నారని, నిరసనకారులకు లాజిస్టిక్స్ సపోర్ట్ అందించిన వాలంటర్లను వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు కాక్రోచ్ జనతా పార్టీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసుల్లో చిక్కుకున్న విద్యార్థుల న్యాయసహాయం కోసం 'సాక్షి' అనే ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ప్రారంభించినట్లు సీజేపీ ప్రకటించింది. తమకు ఇచ్చిన హామీని కేంద్రం నిలబెట్టుకోవట్లేదని ఆరోపించారు. పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన చేపట్టిన ఆందోళనకారులపై నమోదైన కేసులు ఉపసంహరించు కుంటామని కేంద్ర మంత్రులు తమకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అందువల్లే తాము నిరసనలు నిలిపివేశామన్నారు. కానీ, ఇంతవరకూ విద్యార్థులు, ఇతర నిరసనకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయలేదని తెలిపారు. అస్సాం, పశ్చిమ బెంగాల్, బీహార్ వంటి రాష్ట్రాల్లో పలువురు ఆందోళనకారులను అరెస్టు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ఈ కేసుల గురించి న్యాయవాదులను సంప్రదిస్తున్నామని సౌరవ్ పేర్కొన్నారు. తమకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కేంద్రానికి మరోసారి గుర్తు చేస్తున్నట్లు తెలిపారు. రేపటిలోగా దేశవ్యాప్తంగా ఆందోళన కారులపై నమోదైన అన్ని కేసులు ఉపసంహరించు కోవాలని.. నిర్బంధంలో ఉన్న నిరసనకారులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే తమ తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. నిరసనకారులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని, మరియు బీజేపీ పాలిత లేదా బీజేపీ ఢిల్లీ పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థలు లేదా పోలీసు బలగాలు కొత్త కేసులు నమోదు చేయకూడదని సీజేపీ డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో మళ్లీ నిరసనలో కూర్చుంటామని కేంద్రానికి అల్టిమేటం జారీ చేసింది. కేసులు ఎత్తేస్తామనే హామీని లిఖితపూర్వకంగా తమకు బుధవారం లోగా ఇవ్వాలని సీజేపీ కోరింది. సోమవారం నాడు సీనియర్ సుప్రీం కోర్టు న్యాయవాది మరియు ఎస్పీ రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్‌తో కలిసి నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో, సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించిన తర్వాత జూలై 25న ఆందోళనను విరమించుకున్నామని, అయితే ఆందోళన తగ్గుముఖం పట్టిన కొద్దీ విద్యార్థులను ఒక్కొక్కరిగా లక్ష్యంగా చేసుకుంటారని తాము ముందే ఊహించామని తెలిపారు.

## కృష్ణా జలాల్లో వాటాకు ఏపీ డిమాండ్

మొదటిపేజీ తరువాయి..

విచారణను సెప్టెంబర్ మొదటి వారానికి వాయిదా వేసింది. ఈలోగా తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేయాలంటూ కర్ణాటక ప్రభుత్వం చేసిన విజ్ఞప్తిని సుప్రీంకోర్టు తిరస్కరించింది. మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాల్సిన అవసరం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. కృష్ణా నదీ జలాల వాటాలపై బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ట్రిబ్యునల్ తీర్పును కేంద్ర ప్రభుత్వం నోటి÷ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ పిటిషన్‌పైనే ప్రస్తుతం సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది.

# క్షీణిస్తున్న అమెరికా.. ఎయిర్‌డిఫెన్స్ మిసైల్స్!!



మొదటిపేజీ తరువాయి..

గల్ఫ్‌లోని యూఎస్ భాగస్వామ్య దేశాలు, కీలక స్థావరాలు ప్రతీకార దాడులకు గురయ్యే అవకాశం ఉందని పెంటగాన్ అధికారులు ట్రంప్‌కు సూచినట్లు అమెరికాకు చెందిన ఓ అంతర్జాతీయ వార్తాపత్రిక రాసుకొచ్చింది. అమెరికా ప్రభుత్వ ఉన్నతాధికారులు, సైనిక కమాండర్ల మధ్య ఇటీవలే రహస్య చర్చలు జరిగాయని అమెరికాకు చెందిన అంతర్జాతీయ వార్తాపత్రిక తన కథనంలో పేర్కొంది. ఆ భేటీలో పశ్చిమాసియా ప్రాంతంలో మోహరించిన పేట్రియాట్ ఇంటర్‌సెప్టర్లు, ఇతర రక్షణ వ్యవస్థల నిల్వలు తగ్గిపోవడంపై ప్రధానంగా చర్చించారని వెల్లడించింది. ఇటీవలే ఇరాన్ చేపట్టిన డ్రోన్లు, క్షిపణి దాడులపైనా అధికారులు కీలక సంభాషణ జరిపినట్లు తెలిపింది. ఇరాన్ బాలిస్టిక్ క్షిపణి అమెరికా రక్షణ వ్యవస్థను ఛేదించుకుని జోర్డాన్‌లోకి దూసుకురావడంతో ముగ్గురు యూఎస్ సైనికుల మరణించారని అధికారులు చర్చించినట్లు నివేదించింది. ఇరాన్‌పై భీకర పోరాటం సాధ్యమే అయినప్పటికీ, అది యూఎస్ సెంట్రల్ కమాండ్‌కు కేటాయించిన ఇంటర్‌సెప్టర్ సరఫరాలపై ప్రమాదకరమైన ఒత్తిడిని పెంచుతుందని అమెరికా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ జనరల్ డాన్ కేన్ రహస్యంగా సలహా ఇచ్చినట్లు వెల్లడించింది."పశ్చిమాసియాలో ఘర్షణలు తీవ్రమయ్యే అవకాశం ఉన్నందున అమెరికా అప్రమత్తమైంది. శత్రుదేశ దాడులను ఎదుర్కొనేందుకు పెంటగాన్ ఇటీవలి కాలంలో పశ్చిమాసియాలోకి అదనపు సైనిక బలగాలను, ఆయుధ సామగ్రిని హడావిడిగా పంపింది. హర్మూజ్ జలసంధి సమీపంలోని దక్షిణ తీరానికి ఇరాన్ సైనిక సామగ్రిని రవాణా చేసే మార్గాలుగా కూడా ఉపయోగపడే, పౌరులు వాడే రైల్వే వంతెనలను అమెరికా దళాలు ధ్వంసం చేశాయి. మిలటరీ ప్లానర్లు ఇంధన కేంద్రాలు, రవాణా మార్గాలు, పికాక్స్ పర్వతం వద్ద ఉన్న ఇరాన్‌కు చెందిన అత్యంత పటిష్టమైన భూగర్భ అణు కేంద్రంతో సహా కీలక మౌలిక సదుపాయాలపై దాడులను విస్తరించాలని కూడా ఆలోచిస్తున్నారు. అయితే ఆయుధ నిల్వలు తగ్గిపోవడంతో అమెరికా వెనక్కి తగ్గింది" అని వార్తాపత్రిక తన కథనంలో నివేదించింది. ఈ ఏడాది ఏప్రిల్ చివరి నాటికే అమెరికా రక్షణ శాఖ ఒక్కొక్కటి 4 మిలియన్ డాలర్లకు పైగా ఖరీదు చేసే 1,200 కంటే ఎక్కువ పేట్రియాట్ ఇంటర్‌సెప్టర్ క్షిపణులను ఉపయోగించిందని అమెరికాకు



చెందిన ఓ అంతర్జాతీయ వార్తాపత్రిక తన కథనంలో ప్రచురించింది. దీంతో పేట్రియాట్ ఇంటర్‌సెప్టర్ క్షిపణుల నిల్వలు మరింతగా తగ్గాయని పేర్కొంది. శుక్రవారం మధ్యాహ్నం అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమ బలగాలు దాడులకు సిద్ధంగా ఉన్నాయని ప్రకటించారని చెప్పింది. అయితే సీనియర్ క్యాబినెట్ అధికారులు, సలహాదారులతో జరిగిన ఉన్నత స్థాయి వ్యూహాత్మక సమావేశం తర్వాత విస్తరించిన దాడులకు అధికారం ఇవ్వకుండా ట్రంప్ చివరికి వెనక్కి తగ్గారని నివేదించింది. హర్మూజ్ జలసంధిలో నౌకాయాన అంతరాయాలకు కారణమవుతున్న ఇరాన్ తీరప్రాంత రాడార్లు, నౌకా విధ్వంసక క్షిపణి స్థావరాలు, నావికాదళ గస్తీ నౌకలను లక్ష్యంగా చేసుకుని బహుళ దశల బాంబుల దాడి కోసం అమెరికా గతంలో ప్రణాళికలను రూపొందించినట్లు స్పష్టం చేసింది. కాగా, ఇరాన్‌పై భీకర దాడుల్ని చేపట్టే విషయాన్ని పరిశీలిస్తున్నామని డొనాల్డ్ ట్రంప్ శుక్రవారం తెలిపారు. ఈ దాడులపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని అన్నారు. మరోవైపు, ఇరాన్‌కు ఆయుధాలు అమ్మవద్దని చైనా, రష్యాకు వార్నింగ్ ఇచ్చారు. అయితే ట్రంప్ బెదిరింపులపై ఇరాన్ విరుచుకుపడింది. అమెరికా బెదిరింపులకు తలొగ్గబోమని పేర్కొంది. బల ప్రయోగం, ఒత్తిడికి ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించబోమని వెల్లడించింది.

## గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరడిగొండ తండాలో కమ్యూనిటీ కాంటాక్ట్ (జూబూ) కార్యక్రమం.

- 4 లీటర్ల గుడుంబా స్వాధీనం... 30 లీటర్ల ఐడీ వాష్ ధ్వంసం.
- 28 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు, 2 ట్రాక్టర్ల తనిఖీ.
- 54 ట్రాఫిక్ చలానాలు వసూలు... నంబర్ ప్లేట్ లేని ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం.
- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవు.
- ఇచ్చోడ సీఐ సి.హెచ్. రమేష్



ప్రజల భద్రత, గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తున్నట్లు ఇచ్చోడ సీఐ సి. హెచ్. రమేష్ తెలిపారు. గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరడిగొండ తండాలో నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో గ్రామంలోని వాహనాలు, అనుమానిత వ్యక్తులు, అక్రమ కార్యకలాపాలపై విస్తృతంగా తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇద్దరు వ్యక్తుల వద్ద నుంచి 4 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని, 30 లీటర్ల ఐడీ వాష్‌ను (బెల్లం పాకం) ధ్వంసం చేసినట్లు తెలిపారు. అలాగే గ్రామంలో 28 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోరిక్షాలు, 2 ట్రాక్టర్లను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. తనిఖీల సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై 54 చలానా కేసులు నమోదు చేసి జరిమానాలు చెల్లించినట్లు తెలిపారు. అదేవిధంగా నంబర్ ప్లేట్ లేని ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా సీఐ సి. హెచ్. రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లో గుడుంబా తయారీ, విక్రయం, మాదకద్రవ్యాలు, అక్రమ రవాణా, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే పత్రాలు కలిగి ఉండాలని, నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజలు తమ పరిసరాల్లో జరిగే అనుమానాస్పద లేదా చట్టవ్యతిరేక కార్యకలాపాల గురించి వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఎల్ శ్రీకాంత్, సయ్యద్ ఇమ్రాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిమనగుంటపల్లిలో కాంగ్రెస్ కు బిగ్ షాక్..
## బీఆర్ఎస్ లోకి భారీ చేరికలు

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో గులాబీ గూటికి..**



**సీకే న్యూస్, వనపర్తి జిల్లా:** వనపర్తి మండలం చిమనగుంటపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరిండ్రు.

వనపర్తి ఎమ్మెల్యే, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో వారంతా గులాబీ కండువాలు కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిండ్రు.

ఈ సందర్భంగా సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. పాత, కొత్త నాయకులు అందరూ కలిసిమెలిసి పని చేయాల్నని, పార్టీని గ్రామ స్థాయిలో బలోపేతం చేయాల్నని పిలుపునిచ్చిండ్రు. ప్రజల సమస్యలు తీర్చడమే బీఆర్ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యమని చెప్పిండ్రు.

బీఆర్ఎస్ లో చేరినోళ్లు:

గడ్డం బాలయ్య, పానుగంటి బాలకృష్ణ, దండు శ్రీరాములయ్య, పానుగంటి శేఖర్, పానుగంటి సురేందర్, కావలి కాసిం, ఎండి నసీర్, ఎం. శివ, కావలి మన్నెంకొండ, ఏ. కురుమూర్తి, అరకటం అంజి, అరకటం ప్రహ్లాద్, అరకటం రాజు తదితరులు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్, పార్టీ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నరు.

## ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు

**సీఎం ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి : కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**సీకే న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను అధికారులు సత్వరమే పరిష్కరించి, సంబంధిత ఫిర్యాదుదారులకు సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తమ శాఖ పరిధిలో లేని ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించాలని, పరిష్కరించలేని సమస్యలకు కారణాలను ఫిర్యాదుదారులకు తెలియజేయాలని సూచించారు. పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని, సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణి దరఖాస్తులకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

నేటి ప్రజావాణిలో మొత్తం 45 దరఖాస్తులు అందగా, ఆర్డీవో కార్యాలయ ప్రజావాణిలో 2 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో యాదయ్య, అధికారులు పాల్గొన్నారు.

# రైతు వేదికలో విత్తన మేళ సభ

**జులై 27 సీ కే న్యూస్ చేగుంట** :వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో చేగుంట మండల కేంద్రలోని రైతు వేదికలో సోమవారం నాడు వ్యవసాయ అధికారి హరిప్రసాద్ నిర్వహించిన విత్తనమేల సభ రైతుల పట్ల ఎంతో అవగాహన కల్పిస్తుందని వారు తెలిపారు, ఈ వర్షాకాలం వరి పంటకు బదులుగా సాగు చేయవలసిన ఎన్నో ఇతర పంటలు ఉన్నాయి, మొక్కజొన్న, కంది, పత్తి, సజ్జలు, రాగులు, ఇనుములు, కూరగాయలు ఇలాంటి వంటలు ఎన్నో రైతులు పండించుకోవచ్చు, వర్షాకాలం ఏనీనో ప్రభావంతో వర్షాలు పడకపోవడం వల్ల తక్కువ నీటితో ఎక్కువ దిగుబడును పండించే ఈ పంటలను రైతులు పండించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు, రైతులకు కావలసిన విత్తనాలను అందుబాటులో ఉంచుతామని అన్నారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి, ఏ ఓ హరిప్రసాద్, ఏ ఈ ఓ మాధవి, వివిధ ఆగ్రో డీలర్స్, జి రాజ్, శ్రీకాంత్, బాలకృష్ణ, స్వామి, మహేష్,రాజు, వెంకటేష్, రైతు సంఘ నాయకులు దివాకర్, రైతులు పాల్గొన్నారు



## ఎరువుల కట్టకు కాంబినేషన్ కత్తి..!




- కాంబినేషన్ విక్రయాలపై కన్నెత్తని అధికారులు..?
- ఎరువుల దుకాణాలతో వ్యవసాయ అధికారులు కుమ్మక్కయ్యారా?
- ఎరువుల విక్రయంలో ఇష్టారాజ్యం..?
- కాంబినేషన్ కొనకపోతే రూ.100 అదనం..!
- బిల్లులో ప్రభుత్వ ధర... చేతిలో మాత్రం అదనపు వసూళ్లు?
- తూతూ మంత్రం తనిఖీలు.. ఫోటోలకే పరిమితం..?

**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు జూలై 27 2026**: ఏన్కూరు మండలంలోని కొన్ని ఎరువులు, పురుగుల మందుల దుకాణాల్లో రైతులపై కాంబినేషన్ విక్రయాల పేరుతో అదనపు భారం మోపుతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఎరువుల కట్ట కొనుగోలు చేయాలంటే అవసరం లేని పురుగుల మందులు లేదా ఇతర వ్యవసాయ ఉత్పత్తులను కూడా తప్పనిసరిగా కొనుగోలు చేయాలని దుకాణదారులు ఒత్తిడి చేస్తున్నారని రైతులు వాపోతున్నారు.

కాంబినేషన్‌లో ఇతర ఉత్పత్తులు కొనడానికి నిరాకరిస్తే ఒక్కో ఎరువు కట్టపై అదనంగా ?100 వరకు వసూలు చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే పెరిగిన సాగు ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న తమపై ఇది మరింత ఆర్థిక భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతులు మరో కీలక ఆరోపణ కూడా చేస్తున్నారు. బిల్లులో మాత్రం ప్రభుత్వం నిర్ణయించిన ఎంఆర్పీ (వీ౹ా) ధరనే నమోదు చేసి, నగదు చెల్లించే సమయంలో అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని చెబుతున్నారు. దీంతో అధికారికంగా బిల్లులో ఎలాంటి అక్రమం కనిపించకపోయినా, రైతుల నుంచి అదనపు మొత్తం వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బిల్లు ఒక ధరకు ఉండగా, చేతిలో మాత్రం ఎక్కువ డబ్బులు తీసుకుంటున్నారని రైతులు వాపోతున్నారు.

ఈ అంశంపై పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ వ్యవసాయ శాఖ అధికారులు సమర్థవంతంగా స్పందించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. మండలంలోని పలు ఎరువుల దుకాణాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ తనిఖీలు మాత్రం కేవలం పేరుకే జరుగుతున్నాయని విమర్శిస్తున్నారు.

వ్యవసాయ శాఖ అధికారులు దుకాణాలకు వెళ్లి ఫోటోలు దిగడం, పై అధికారులకు నివేదికలు పంపడం మినహా వాస్తవ పరిస్థితులను పరిశీలించడం లేదని రైతులు అంటున్నారు. రైతుల వద్ద ఉన్న బిల్లులను క్షుణ్ణంగా పరిశీలించి, బిల్లులో నమోదైన ధరకు వాస్తవంగా చెల్లించిన మొత్తాన్ని సరిపోల్చడం, రైతుల వాంగ్మూలాలు నమోదు చేయడం, కాంబినేషన్ విక్రయాలపై విచారణ చేపట్టడం, నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలపై చర్యలు తీసుకోవడం వంటి అంశాలు కనిపించడం లేదని వారు పేర్కొంటున్నారు.

"తనిఖీలు రైతుల కోసం చేస్తున్నారా... లేక ఫోటోల కోసం చేస్తున్నారా?" అంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. వ్యవసాయ అధికారులు, ఎరువుల దుకాణాల యజమానుల మధ్య కుమ్మక్కు ఉందనే అనుమానాలు కూడా రైతులు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆరోపణలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాల్సి ఉండగా, బిల్లులో ఒక ధర చూపించి, రైతుల నుంచి అదనపు నగదు వసూలు చేయడం, బలవంతపు కాంబినేషన్ విక్రయాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు రైతుల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. జిల్లా వ్యవసాయ అధికారులు వెంటనే మండలంలోని అన్ని ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, రైతుల నుంచి వాస్తవంగా ఎంత మొత్తం వసూలు చేస్తున్నారనే విషయంపై విచారణ జరిపి, అక్రమాలు రుజువైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## షాద్‌నగర్ చౌరస్తా విస్తరణ పనులకు శ్రీకారం

- పరిగి రోడ్డు పోచమ్మ ఆలయం నుంచి ఆక్రమణల తొలగింపు ప్రారంభం
- పరిగి రోడ్డుమధ్యలో నుండి 50 ఫీట్ల వరకు అక్రమ తొలగింపు అధికారుల సమక్షంలో

**సి కే న్యూస్ షాద్ నగర్ :జులై 27:** ఎన్నాళ్లుగా పెండింగ్‌లో ఉన్న షాద్‌నగర్ పట్టణ ప్రధాన చౌరస్తా విస్తరణ పనులు సోమవారం అధికారికంగా ప్రారంభమయ్యాయి. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారి చొరవతో ఈ విస్తరణకు శ్రీకారం చుట్టారు. షాద్‌నగర్ ఆర్డీవో సరిత, ఏసీపీ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి, మండల తహసిల్దార్ నాగయ్య, సిఐ సీతారాం గార్ల ఆధ్వర్యంలో మున్సిపల్, పోలీసు, రెవెన్యూ, విద్యుత్తు, ఆర్ అండ్ బి శాఖల అధికారులు సంయుక్తంగా పనులు చేపట్టారు. పరిగి రోడ్డులోని పోచమ్మ ఆలయం వద్ద నుంచి పనులు మొదలయ్యాయి.

తొలివిడత జేసీబీల సహాయంతో రోడ్డుకు ఇరువైపులా 50 అడుగుల పరిధిలో ఉన్న ఆక్రమణలను తొలగిస్తున్నారు. పట్టణంలోని నాలుగు వైపులా ఉన్న ఆక్రమణలను దశలవారీగా తొలగించి, చివరగా ప్రధాన కూడలి వద్ద విస్తరణ పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. పలువురు వ్యాపారులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ దుకాణాల ముందు ఉన్న ఆక్రమణలను తొలగించుకుంటున్నారు. మరికొందరు వ్యాపారులు తమకు కొంత సమయం ఇవ్వాలని అధికారులను కోరారు. అందరి సహకారంతో పనులను త్వరగా పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. చౌరస్తా విస్తరణ పనులు ప్రారంభం కావడంతో వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. విస్తరణ పూర్తయితే పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు రోడ్డు ప్రమాదాలు కూడా గణనీయంగా తగ్గుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.







## జానంపేట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వరుణ యాగం

- మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో
- సకాలంలో వర్షాలు కురవాలని ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థన



**సి కే న్యూస్ షాద్ నగర్ :జులై 27:** సకాలంలో వర్షాలు కురిసి, ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో సోమవారం జానంపేటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వరుణ యాగం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా బక్కని నర్సింహులు మాట్లాడుతూ, ప్రకృతి ప్రకోపం కారణంగా కాలం దాటిపోతున్నా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు, ప్రజలు తాగునీరు, సాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కష్టాల నుంచి ప్రజలకు విముక్తి కలగాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువులు, జలాశయాలు నిండాలనే సంకల్పంతో వరుణ యాగాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. వరుణ దేవుని అనుగ్రహంతో రైతులకు సాగునీరు అందుబాటులోకి వచ్చి, ప్రజలకు తాగునీటి సమస్యలు తొలగాలని ప్రార్థించినట్లు పేర్కొన్నారు. వేద పండితుల ఆధ్వర్యంలో మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ యాగంలో మాజీ ఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్, ప్రముఖ వ్యాపారవేత్త సాయిశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి మండలంలో బీజేపీ సర్' ప్రక్రియ సమీక్షా సమావేశం



**గరిడేపల్లి: సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) గరిడేపల్లి మండల కమిటీ సమావేశం మండల అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ' సర్ నియోజకవర్గ ఇన్చార్జి తాళ్ల నరేందర్ రెడ్డి హాజరై మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన ఓటరు ధ్రువీకరణ ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్, కొత్త ఓటర్ల నమోదు, తప్పుల తొలగింపు ప్రక్రియలపై సమీక్షించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా బి.ఎల్.ఎ-2 బి ఎల్ ఎ టు )లు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. అలాగే కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, వసతులు సరిగా లేని మరియు ఓటర్లకు దూరంగా ఉన్న పోలింగ్ కేంద్రాల మార్పులపై సుదీర్ఘంగా చర్చించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ నర్సింగ్ అంజయ్య, మండల ఉపాధ్యక్షులు నర్సింగ్ నాగ సైదులు, మేకపోతుల వీరప్రసాద్, కొమ్మరాజు వీరస్వామి, వార్డు మెంబర్ కాంపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ భూసేకరణకు నిధుల మంజూరు

- జిల్లా కాంగ్రెస్ కార్యాలయం వద్ద అంబరాన్నంటిన సంబరాలు
- ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు



**సి కె న్యూస్** :ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల జిల్లా కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు . ప్రభుత్వ నిర్ణయానికి సంతోషిస్తూ ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఎదుట నాయకులు, కార్యకర్తలు టపాసులు పేల్చి, ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుని ఘనంగా సంబరాలు జరుపుకున్నారు.

అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ఎయిర్ పోర్ట్ భూసేకరణకు నిధులు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధి కోసం ముక్యమంత్రి గారు అహర్నిశలు కృషి చేస్తున్నారని ప్రశంసించారు.

ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు తన ఎన్నికల ప్రచారాన్ని ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి నుంచే ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంద్రవెల్లి సభలో 'ఆదిలాబాద్‌ను దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని' ఆయన హామీ ఇచ్చారని ఆ హామీని నిలబెట్టుకుంటూ, ఈరోజు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి తొలి అడుగుగా భూసేకరణకు నిధులు విడుదల చేశారని ఇచ్చిన మాట ప్రకారం ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి భూసేకరణ కోసం (2278.14) నిధులు కేటాయించి ఆదిలాబాద్ అభివృద్ధి పట్ల తమ చిత్తశుద్ధిని చాటుకున్నారని జిల్లా అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కేంద్ర మంత్రులను సైతం ఒప్పించి, ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ నిర్మాణ పనులు త్వరితగతిన ముందుకు వెళ్లేలా చొరవ తీసుకున్నారని తెలిపారు

ఈ సందర్భంగా మాజీ ఎంపీ సోయం బాపు రావు గారు మాట్లాడుతూ"నేను ఎంపీగా ఉన్నప్పుడే ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం కోసం పార్లమెంట్‌లో గళం విప్పాను. నా హయాంలోనే ఆర్.ఓ.బి (=ాదీ) పనుల కు ,సంబంధించిన తుది స్థల సర్వే (ఖీఱఅఖ్రీ రాశ్‌వ ఒాబతీజవవఎ) కూడా అప్పుడే పూర్తయింది అని ఆదిలాబాద్ – ఆర్మూర్ రైల్వే లైన్ సాధన కోసం కూడా నేను అప్పట్లోనే పార్లమెంట్ వేదికగా మాట్లాడానని " అని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఆదిలాబాద్ కల అయిన ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి గారు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య గారు, మాజీ డిసిసి సాజిద్ ఖాన్ గారు, ఆదిలాబాద్ మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి గారు,జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బాలూరి గోవర్ధన్ రెడ్డి గారు, అదిలాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ గారు, ఆదిలాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజార్ పాషా గారు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఌ జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గౌలి సంజీవ్ కుమార్ గారు, మాజీ టిటిడి బోర్డు మెంబర్ బెజ్జంకి అనిల్ కుమార్ గారు,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీష్ గారు,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఌ మున్సిపల్ కౌన్సిలర్ చరణ్ గౌడ్ గారు, కాంగ్రెస్ మైనారిటీ విభాగ చైర్మన్ సయ్యద్ షాహిద్ అలీ గారు, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీలు మల్యాల కరుణాకర్ గారు, బండి దేవదాస్ చారి గారు, అక్తర్ అలీ గారు, జిల్లా కాంగ్రెస్ సెక్రటరీలు మందాకిని గారు, ఇమ్రాన్ బేగ్ గారు, సిరాజుద్దీన్ గారు, తాంసి మండల అధ్యక్షులు సంతోష్ గారు, ఆదిలాబాద్ రూరల్ మండల అధ్యక్షులు వెంకట యాదవ్ గారు, మున్సిపల్ కౌన్సిలర్ అన్నపూర్ణ గారు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రతి రోగికి సకాలంలో మెరుగైన వైద్య సేవలు అందించాలి: జిల్లా కలెక్టర్ అంకిత్.

- రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీ
- జ్వర కేసులు, రక్త పరీక్షలు, మందుల నిల్వలు, పరిశుభ్రతపై సమగ్ర పరిశీలన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 27,** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్యులు, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రి నిర్వహణ, వైద్య సేవలపై సమగ్రంగా సమీక్షించారు.

ఆసుపత్రిలోని వార్డులు, మరుగుదొడ్లు, ఆవరణ పరిశుభ్రతను పరిశీలించిన కలెక్టర్, రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

వైద్యాధికారితో ఓపీ వివరాలు, రోజువారీ రోగుల సంఖ్య, గత పది రోజులుగా నమోదైన జ్వర కేసులపై ఆరా తీశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున జ్వరాలపై ప్రత్యేక అప్రమత్తతతో వ్యవహరించాలని, ప్రతి జ్వర బాధితుడికి అవసరమైన పరీక్షలు నిర్వహించి వెంటనే చికిత్స అందించాలని సూచించారు. గ్రామాల్లో జ్వరాల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.

రక్త పరీక్షల విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ మలేరియా, డెంగ్యూ, హెచ్ఐవీ నిర్ధారణకు అవసరమైన టెస్టింగ్ కిట్లు, ప్రయోగశాల సామగ్రి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం మందుల నిల్వ గదిని తనిఖీ చేసి మందుల లభ్యత, గడువు తేదీలను పరిశీలించారు. మందుల కొరత తలెత్తకుండా ముందస్తుగా ఇండెంట్లు పంపించి తగిన నిల్వలు ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు.

పాము కాటుకు చికిత్సలో వినియోగించే యాంటీ స్నేక్ వెనం ఇంజక్షన్ల లభ్యతను కూడా పరిశీలించిన కలెక్టర్, అనంతరం ఆయుష్ క్లినిక్‌ను సందర్శించి అక్కడ అందిస్తున్న సేవలు, ఔషధాల నిల్వలను పరిశీలించారు. ప్రజలకు ఆయుష్ వైద్య సేవలు కూడా సమర్థవంతంగా అందించాలని సూచించారు.

తనిఖీ అనంతరం చికిత్స కోసం వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, వైద్య సేవలు, మందుల లభ్యత, సిబ్బంది స్పందనపై వివరాలు తెలుసుకుని అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని వైద్యాధికారులను ఆదేశించారు.

ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచేలా ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు, మందులు, పరీక్షా సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అంకిత్ సూచించారు.

ఈ తనిఖీలో తహసీల్దార్ శిరీష, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి, వైద్య సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అల్పాహార పథకాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలి -- సర్పంచ్ నారగాని రాంబాయి



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**నాగులవంచ ప్రభుత్వ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో..ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో అమలు చేస్తున్న ప్రతిష్ఠాత్మక అల్పాహార పథకాన్ని గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ నారగాని రాంబాయి మాట్లాడుతూ..విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి చదువులో మరింత ప్రతిభ కనబరచాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ అల్పాహార పథకాన్ని అమలు చేస్తోంది. ఈ మంచి అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విద్యార్థుల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తూ ఇటువంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ బాబు, అధ్యాపకులు, సిబ్బంది, ఎనిమిదవ వార్డు సభ్యులు బాలకుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఌ

## నరసింహాపురం గ్రామం పాఠశాలలో అల్పాహారం కార్యక్రమం ప్రారంభించిన సర్పంచ్ లోయ ఉపేందర్.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ప్రభుత్వ పాఠశాలల "పోషకాహార అల్పాహారం" కార్యక్రమం మన నరసింహాపురం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో కూడా ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లోయ ఉపేందర్ , 1వ వార్డు మెంబర్ లిలిజక్కుల భద్రమ్మ 6వ వార్డు మెంబర్ లంజపల్లి నిర్మల పాల్గొని విద్యార్థులకు అల్పాహారం అందించారు.

పిల్లలకు పోషకాహారం అందించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు ఈ కార్యక్రమం తదితరులు పాల్గొన్నారు..

## రాష్ట్ర ప్రభుత్వం లిఫ్ట్ మోటార్లను ఆన్ చేసి నీటిని వెంటనే రిజర్వాయర్ లోకి విడుదల చేయాలి....

గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు




**సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల** :జూరాల ప్రాజెక్టుకు 27,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఇంకా నెట్టెంపాడు మోటార్లును ఎందుకు ప్రారంభించడం లేదో ప్రభుత్వం సమాధానం చెప్పాలి అని బాసు హనుమంతు నాయుడు లి డిమాండ్ చేశారు.... ఈ మేరకు లిఆయన ఓ ప్రకటనను విడుదల చేశారు.....

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....

జూరాల ప్రాజెక్టులో ఇప్పటికే 7.2 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యానికి చేరుకుంది ఈరోజు సాయంత్రం లేదా రేపు గేట్లు ఎత్తే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నా గద్వాల రైతులకు నీళ్లు అందించకుండా,ఆ నీటిని శ్రీశైలం ద్వారా ఆంధ్రప్రదేశ్ పోతిరెడ్డిపాడుకు వెళ్లేలా చేయడానికే పంపులను ఆన్ చేయడం లేదు? ఈ ప్రభుత్వం మొద్దు నిద్రపోతుంది వరదొచ్చినప్పుడు నీటిని ఎత్తిపోయకుండా కిందికి జార విడుస్తుంది.తెలంగాణ రైతుల ప్రయోజనాల కంటే ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలే ఈ ప్రభుత్వానికి ముఖ్యమా అని ప్రశ్నించారు....?

తక్షణమే నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలోని గూడెందొడ్డి (1.2 టీఎంసీ), ర్యాలంపాడు(4టీఎంసీ),రిజర్వాయర్లను నింపేందుకు వెంటనే మోటార్లను కె నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు....

## ప్రభుత్వ పాఠశాలలో ఉదయపు అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలంలోని తిరుమలాపురం ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఉదయపు అల్పాహార (టిఫిన్) కార్యక్రమాన్ని సోమవారం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ, "ఆరోగ్యవంతమైన విద్యార్థులే దేశ భవిష్యత్తుకు బలమైన పునాది" అని పేర్కొన్నారు. విద్యార్థులకు పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం వల్ల వారి శారీరక, మానసిక ఎదుగుదలతో పాటు చదువుపై ఏకాగ్రత పెరిగి మెరుగైన విద్యా ఫలితాలు సాధించగలరని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం ప్రవేశపెడుతున్న ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అనంతరం విద్యార్థులకు స్వయంగా అల్పాహారం వడ్డించి, వారితో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారి చదువు, ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి గ్రామపంచాయతీ తరఫున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వాతి, పాఠశాల సిబ్బంది బెల్లంకొండ పుల్లయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది చాపలమడుగు సైదులు, ఐతం సీతారాములు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తిమ్మినేనిపాలెం గ్రామంలో గేదెల షెడ్డు పూర్తిచేసిన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ.




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**తిమ్మినేనిపాలెం గ్రామంలో సర్పంచ్ కొమ్ము ప్రభు ఉప సర్పంచ్ కూచిపూడి బుచ్చిబాబు ఆధ్వర్యంలో క్యాటిల్ షెడ్ (గేదలు షెడ్ )పూర్తి చేసిన లబ్దిదారులకులి 1.కొమ్ము కనకమ్మ 2.కూచిపూడి సరస్వతి 3.కొమ్ము శాంత కుమారి లకు లిచెక్కులుపంపిణీ చేయటం జరిగిందిలిఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ షేక్ మీరాసాహెబ్ పంచాయతీ కార్యదర్శి శశికళగారు ఫీల్డ్ అసిస్టెంట్ స్వరూప బండి యాకోబ్ రామారావు గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## అపర శబరి పోకల దమ్మక్క సేవా యాత్రకు ఐటిడిఏ పీవో బి. రాహుల్‌కు ఆహ్వానం...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 27,** అపర శబరి పోకల దమ్మక్క సేవా యాత్రలో పాల్గొనాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్‌ను శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అధికారులు సోమవారం మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి దామోదర్ రావు ఆదేశాల మేరకు సహాయ కార్యనిర్వాహణ అధికారి (ఏఈఓ) భవాని రామకృష్ణ, అర్చక స్వాములు ఐటిడిఏ పీవోను ఆయన కార్యాలయంలో కలిసి మంత్రోచ్ఛారణల మధ్య తీర్థప్రసాదాలు అందజేసి సేవా యాత్ర ఆహ్వాన పత్రికను సమర్పించారు.

ఈ సందర్భంగా పీవో బి. రాహుల్ మాట్లాడుతూ, శ్రీ సీతారామచంద్రస్వామి అనుగ్రహానికి పాత్రురాలైన పోకల దమ్మక్క సేవా యాత్రకు వివిధ గిరిజన గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతున్నందున ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా నిర్వహించాలని సూచించారు. ఆలయ ఆచారాలు, పూజా విధానాలు పురాతన సంప్రదాయాలకు అనుగుణంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని దేవస్థాన అధికారులకు తెలిపారు.

అలాగే సేవా యాత్ర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దర్శన ఏర్పాట్లు, తాగునీరు, వైద్య సేవలు, శాంతిభద్రతలు తదితర సౌకర్యాలను సమకూర్చాలని సూచించారు. భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని శాఖల సమన్వయంతో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఈఓ భవాని రామకృష్ణ, పర్యవేక్షకుడు శ్రీనివాసరెడ్డి, అర్చక స్వాములు విష్ణు, ఎస్.వి. మదనమోహన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపురం ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా అల్పాహార పథకం ప్రారంభం...



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న అల్పాహార పథకం కింద బస్వాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని సర్పంచ్ ఆవుల నరసింహ రావు మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్ తో కలిసి ప్రారంభించారు.

అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలుపుతూ..విద్యార్థులతో కలిసి మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తూ చేపట్టిన అల్పాహార పథకం ఎంతో ప్రయోజనకరమని అన్నారు. ఉదయంపూట పోషకాహారం అందించడంవల్ల విద్యార్థులు ఉత్సాహంగా తరగతులకు హాజరై ఏకాగ్రతతో చదువుకుని మెరుగైనఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ఇటువంటి సంక్షేమకార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో.. హెచ్ఎం ఇందిర,కుక్కల గోపి, కుక్కల వెంకటేశ్వర్లు, ఉస్మాన్, కన్నెబోయిన పాండు రంగారావు, గ్రామ పెద్దలు మార్గం శ్రీనివాస్,బద్దెల నరసింహారావు, బొల్లా వెంకయ్య, ఆవుల మన్మథరావు, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పొద్దుటూరు గ్రామంలో ఐకెపి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ మొగిలి కృష్ణయ్య.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.మండల పరిధిలోప్రొద్దుటూరు గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ఐకెపి కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య ...

శ్రీ మొగిలి కృష్ణయ్య మాట్లాడుతూ ప్రొద్దుటూరు గ్రామం అభివృద్ధి పథంలో పయనిస్తూ ప్రొద్దుటూరు గ్రామంలో అధునాతన హంగులతో నూతన ఐకెపి కార్యాలయ భవనం మంజూరు అయినందుకు చాలా సంతోషం ఈ కార్యాలయాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు

ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు గ్రామ ఉపసర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి గారు ప్రొద్దుటూరు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య పి ఆర్ ఏఈ శ్రీ రఘు గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీమతి రజియా గారు ఐకెపి సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

## పొద్దుటూరు గ్రామంలో జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ స్కూల్లో అల్పాహారం కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ మొగిలి కృష్ణయ్య.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గవర్నమెంట్ స్కూల్లో విద్యను అభ్యసిస్తున్న పిల్లలకు నూతనంగా బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని ప్రొద్దుటూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ శ్రీ మొగిలి కృష్ణయ్య .

శ్రీ మొగిలి కృష్ణయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క ఆశీస్సులతో స్కూల్ పిల్లలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని పిల్లలందరూ ఈ కార్యక్రమాన్ని మంచిగా సద్వినియోగం చేసుకోవాలని పిల్లలందరూ మంచి విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థాయికి ఎదగాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు గ్రామ ఉపసర్పంచ్ శ్రీమతి గుర్రం చిట్టి హై స్కూల్ ప్రధానోపాధ్యాయుని ఉపాధ్యాయులు మండల పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రొద్దుటూరు గ్రామ మాజీ సర్పంచ్ శ్రీ పెంట్యాల పుల్లయ్య ప్రొద్దుటూరు గ్రామస్తులు స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# పండించే పంటలు మార్పు ను చేస్తేనే మన జీవితం మారుతుంది ...



సి కె న్యూస్ ప్రతినిధి గద్వాల

అగ్రికల్చర్ కన్నా హార్టికల్చర్ కు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలి

నీటి వనరులను పొదుపుగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత

రైతులకు విత్తన మేళా, అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే లి

ఎల్ నినో ప్రభావం తో వర్షపాతం నమోదు తక్కువగా ఉంది...

ఈరోజు గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండల కేంద్రంలో రైతు వేదిక భవనం దగ్గర రైతుల విత్తన మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి లి హాజరయ్యారు...

ఎమ్మెల్యేకి గ్రామ సర్పంచ్, వ్యవసాయ శాఖ,హార్టికల్చర్ అధికారులు, పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికారు.

రైతు విత్తన మేళా కేంద్రమును రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే..

రైతు విత్తన మేళా స్టార్స్ ను ఎమ్మెల్యే గారు సందర్శించారు రైతులకు ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా మొక్కజొన్నను అందజేశారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ ...

ప్రస్తుతం ఎనినో ప్రభావం వల్ల వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున ప్రజలు, రైతులు అగ్రికల్చర్ కన్నా హార్టికల్చర్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.

వర్షాలు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టి, వ్యవసాయ అధికారులు తక్కువ నీటితో పండే పంటలను పండించేందుకు రైతులను ప్రోత్సహించాలి అని తెలపారు.

వర్షపాతం తక్కువ ఉండటం వల్ల ప్రాజెక్టులలో నీళ్లు లేనందున సాగునీరు అందించే అవకాశం లేదు కావున వీలైనంతగా వరి పంటను తగ్గించాలి అని రైతులకు అవగాహన కలిగించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. కూరగాయలు ఆకుకూరలు, పండ్లు సంబంధించిన పంటలను పండించాలి తక్కువ దిగుబడితో ఎక్కువ లాభం వచ్చే విధంగా రైతులు వాటి వైపుగా మార్పు చెందాలని ఇప్పుడే మన జీవిత విధానంలో కూడా మార్పు చెందుతుందని తెలిపారు.

ఎల్ నినో కారణంగా వ్యవసాయ పనులు లేక గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు లేక చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామాల్లో ఉపాధి అవకాశాలు తగ్గకుండా ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఎత్తున పనులు చేపట్టాలని, అవసరమైతే సాధారణ పరిస్థితుల కంటే ఎక్కువ రోజులు ఉపాధి కల్పించేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులను కోరారు.

నీటి దశలవారీగా పొదుపుగా వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.

చెరువులు, కుంటలు, కాలువలను సంరక్షించి వర్షపు నీటిని నిల్వ చేసుకోవాలి అని అన్నారు.

రైతులకు ప్రభుత్వం అందించే సలహాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని పంటలు పండించాలి అని అన్నారు.

పశువులకు తాగునీరు, మేత కొరత రాకుండా మేత విత్తనాలను రైతులకు అందించే ఏర్పాట్లు చేయాలి అని అన్నారు. గ్రామస్థాయిలో నీటి నిర్వహణపై ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, ప్రతి గ్రామంలో మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడిన వాళ్ళం అవుతామని ప్రతి ఒక్కరి చే మొక్కలు నాటించాలి అని అన్నారు.

నీళ్లు లేకపోతే విద్యుత్ సమస్యలు కూడా ఏర్పడుతుంది కరెంటు నీటితోనే తయారవుతుంది కాబట్టి కొంత వరకు విద్యుత్ సమస్యలు కూడా ఏర్పడే ప్రభావం ఉంటుంది అని పేర్కొన్నారు.

శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలను పాటించడం వల్ల పంట నష్టాలను తగ్గించుకోవచ్చు అని, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు ప్రజల్లో అవగాహన పెంచాలి అని అన్నారు. అన్ని శాఖల అధికారులతో ఎల్ నినో ప్రభావం, తగు జాగ్రత్తల గురించి ఆదేశించారు.

ప్రకృతిని సంరక్షించడం ద్వారా భవిష్యత్ తరాలకు సురక్షితమైన వాతావరణాన్ని అందించవచ్చు, ఎల్ నినో ప్రభావాన్ని ధైర్యంగా, సమిష్టి కృషితో ఎదుర్కొని అధికారులు సూచించిన సూచనల సలహాలను పాటించాలని రైతులకు తెలిపారు.

రైతులు అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే రైతుల అభివృద్ధి చెందడానికి సాధ్యమవుతుందని తెలిపారు.

అధికారులు మాట్లాడుతూ ....

రైతులు వ్యవసాయ పంట పండించుకోవడానికి మేము సూచించే సూచనలను పాటించి పంటలను పండించుకోవాలి ప్రస్తుతం ఎలినోవా ప్రభావంతో నీళ్లు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు ప్రతి గ్రామం గ్రామంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేసి రైతులు పండించే పంటల గురించి వివరంగా తెలపడం జరుగుతుందని తెలిపారు.

తక్కువ నీటితో పండే పంటలను పండించుకోవడానికి అధికారులు సూచించిన పంటలను వేయడం వల్ల రైతులకు నష్టం లేకుండా పంటలను పండించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

ఎలెనోవా ప్రభావం వల్ల ప్రస్తుతం వాతావరణ పరిస్థితులను ఋతు సంబంధ పరిస్థితులు మారుతుంది కాబట్టి రైతులు మారుతున్న పరిస్థితులకు మార్పు పంటలను వేస్తే రైతులకు మంచి గిట్టుబాటు ధరలు వచ్చి రైతులు అభివృద్ధి చెందడానికి సాధ్యమవుతుందని తెలిపారు.

ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు అగ్రికల్చర్ సంబంధించిన ఫామ్ హౌస్ లోన్ ఏర్పాటుచేసి సబ్సిడీలకు పంటలు పండించడానికి అవకాశం కల్పిస్తుందని తెలిపారు.

అధికారులతో రైతులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, సర్పంచ్ డి. ఆర్ విజయ్, ఉప సర్పంచ్, మాజీ ఎంపీపీ విజయ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, డివై రామన్న, ఉరుకుంద, మైలగడ్డ చంద్రశేఖర్, యుగేందర్ గౌడ్, సంజీవ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా ఆర్టికల్ శాఖ అధికారి , మండల వ్యవసాయ శాఖ అధికారి, రైతులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తిమ్మినేనిపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ స్కూల్లో బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమంని ప్రారంభించిన సర్పంచ్ కొమ్ము ప్రభు.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గవర్నమెంట్ స్కూల్లో విద్యను అభ్యసిస్తున్న పిల్లలకు నూతనంగా బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని తిమ్మినేనిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు గ్రామంలోని మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తిమ్మినేనిపాలెం గ్రామ సర్పంచ్ కొమ్ము ప్రభు మరియు ఉపసర్పంచ్ కూచిపూడి బుచ్చిబాబులి

సర్పంచ్ కొమ్ము ప్రభు మాట్లాడుతూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి ఆశీస్సులతో స్కూల్ పిల్లలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని పిల్లలందరూ ఈ కార్యక్రమాన్ని మంచిగా సద్వినియోగం చేసుకోవాలని పిల్లలందరూ మంచి విద్యను అభ్యసించి ఉన్నతమైన స్థాయికి ఎదగాలని కోరారు ఈ కార్యక్రమంలో తిమ్మినేనిపాలెం హై స్కూల్ ప్రధానోపాధ్యాయుని ఉపాధ్యాయులు మండల పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామస్తులు స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు

# తొర్రూరులో అభివృద్ధి జోరు

- శంకుస్థాపనలతో ఎమ్మెల్యే పర్యటన
- ప్రజల అవసరాలే ప్రాధాన్యం
- గ్రామాల అభివృద్ధికి రూ.5.07 కోట్ల నిధులు
- గ్రామస్థులతో మమేకమై సమస్యలపై ఆరా
- గ్రామాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు, సి కే న్యూస్ : పల్లెల సమగ్రాభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి పనులు చేపడుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. తొర్రూరు మండలంలోని పలు గ్రామలలో సోమవారం నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమలకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని సుమారు రూ. 5.07 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సంప్రదాయ పద్ధతిలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. వేదమంత్రాల నడుమ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే స్థానికులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, సీసీ రోడ్లు, స్వయం సహాయక సంఘాల భవనాల నిర్మాణం వంటి అంశాలపై గ్రామస్థులు వినతులు సమర్పించగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధంగా నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులు నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి కావాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేపట్టాలని, నాణ్యత విషయంలో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. గ్రామాలభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థుల సహకారం ఎంతో అవసరమని, ప్రభుత్వ పథకాలను అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ ప్రజలు కూడా అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములై ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్, వైస్ చైర్మన్ రాజశేఖర్,తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యానాయక్, తొర్రూరు మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి, తొర్రూర్ టౌన్ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సింగవరం-1 గ్రామానికి కొత్త అంగన్వాడి సెంటర్...



గద్వాల జిల్లా ప్రతినిధి జులై 27 :బిల్డింగును కేటాయించండి గొంగోళ్ళ ఈశ్వర్‌లి సింగవరం-1 గ్రామానికి అంగన్వాడి సెంటర్ ను మరియు స్వయం సహాయక సంఘాల(ూఌ+) సమాఖ్య బిల్డింగ్ మంజూరు చేయాలని అదేవిధంగా సింగవరం వీూౡ పాఠశాలకి నీటి వసతి లేదు మరియు కాంపౌండ్ వాల్ లేకపోవడంతో వాటిని వెంటనే కేటాయించాలని అడిషనల్ కలెక్టర్ నర్సింగ్ రావు సార్ కి గోంగల ఈశ్వర్: సింగవరం-1 సర్పంచ్ వినతిపత్రం అందజేయడం జరిగింది

## కోమట్లగూడెం పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్.



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండలంలోని కోమట్లగూడెం ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కొండూరి పరిశుద్ధరావు ప్రారంభించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ స్వయంగా విద్యార్థులకు అల్పాహారం వడ్డించి, వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడి, చదువులో మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులకు వివరించారు. ప్రతిరోజూ అల్పాహారం తీసుకుని ఆరోగ్యంగా ఎదగాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి...



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 27 :**ప్రజావాణికి 52 ఫిర్యాదులు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.ప్రజావాణి ఆర్జీలను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.
సోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ రాజ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. ఈ వారం మొత్తం 52 ఫిర్యాదులు ప్రజల నుంచి వచ్చాయన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజావాణితో పాటు సీఎం ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుల్లో పూర్తిస్థాయిలో పరిష్కారం కానందున సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఆర్జీలు పెండింగ్ ఉండకుండా పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నమండవ జిల్లా పరిషత్ హై స్కూల్ లో అల్పాహారం కార్యక్రమం ని ప్రారంభించిన సర్పంచ్ పర్స రామచంద్ర రావు .



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలో చిన్న మండవహైస్కూల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న అల్పాహార పథకం కింద చిన్న మండవ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అల్పాహార కార్యక్రమాన్ని సర్పంచ్ రామచంద్రరావు మరియు ఉప సర్పంచ్ మాధవి వార్డ్ మెంబర్స్ కిరణ్ హెడ్మాస్టర్ కలిసి ప్రారంభించారు.
అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలుపుతూ.విద్యార్థులతో కలిసి మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల ఆరోగ్యం విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తూ చేపట్టిన అల్పాహార పథకం ఎంతో ప్రయోజనకరమని అన్నారు. ఉదయంపూట పోషకాహారం అందించడంవల్ల విద్యార్థులు ఉత్సాహంగా తరగతులకు హాజరై ఏకాగ్రతతో చదువుకుని మెరుగైనఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు ఇటువంటి సంక్షేమకార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.
ఈ కార్యక్రమంలో హెచ్ఎం రాంబాబు ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది, స్కూలు పిల్లలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల్‌లోని ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ నియామక ఇంటర్వ్యూలు

- కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. మీనాక్షి



**గద్వాల (జూలై 17):** జిల్లా కేంద్రంలోని ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి ఈనెల 28న ఇంటర్వ్యూలు మరియు డెమోలు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. మీనాక్షి ఒక ప్రకటనలో తెలిపారు. కామర్స్, కంప్యూటర్ సైన్స్ & అప్లికేషన్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, తెలుగు, జువాలజీ విభాగాలలో గద్వాలలో ఎం.ఏ.ఎల్.డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులు తమ విద్యా అర్హతల ఒరిజినల్ సర్టిఫికెట్లు, అనుభవ ధ్రువపత్రాలు, చీజు/రాజు/రాజు/రాష్ట్ర.ఐ. సర్టిఫికెట్లు మరియు ఇతర ఆధార పత్రాలతో నిర్ణీత సమయానికి హాజరు కావాలని కోరారు. ఇంటర్వ్యూ మరియు డెమో నందు అభ్యర్థుల బోధనా నైపుణ్యం, విద్యా అర్హతలు, ప్రతిభ ఆధారంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంపిక ఉంటుందన్నారు.ు

## ఎల్ నీ నో ప్రభావంతో రైతులు, వరి సాగుకు బదులుగా ఇతర పంటలు పండించాలి, ఎంపీడీవో చిన్నారెడ్డి



**జూలై 27 (సీ కే న్యూస్) చేగుంట:**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు తెలంగాణ – జలసిరి, వి బి జి రామ్ ఏంజి పథకంలో భాగంగా సోమవారం నాడు చేగుంట మండల్ ఎంపీడీవో చిన్నారెడ్డి ఆధ్వర్యంలో, భూగర్భ జలాలను పెంచే ఉద్దేశంతో ఇంకుడుగుంత, ఫాశీ పౌండ్, బోర్వెల్ రీఛార్జ్, కమ్యూనిటీ సోక్ పీట్ మ్యాజిక్ డ్రైన్ వంటి ఇతరత్రా పనుల గురించి బోనాల మరియు కొండాపూర్ (బోనాల), గొల్లపల్లి ,క్షైత్రం తాండా, ఉల్లితిమ్మాయిపల్లి మరియు కర్నాల్ పల్లి గ్రామాలలో గ్రామసభలు ఏర్పాటు చేసి వాటిని వివరించడం జరిగినది. ఇట్టి గ్రామ సభకు చేగుంట ఎంపీడీవో టి చిన్నారెడ్డి, యంపిఓ ప్రకాష్, ఎ పి ఓ శ్వేత, హ హ గ్రామాల గ్రామ సర్పంచ్ లు, పాలకవర్గ సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎస్ హెచ్ జి మహిళలు పాల్గొనడం జరిగింది,

# గురుకుల పాఠశాలల్లో కౌన్సిలింగ్ ద్వారా సీట్ల భర్తీ.

**మెరిట్ ఆధారంగా విద్యార్థులకు ప్రవేశాలు -- ఆర్‌సీఓ అరుణకుమారి.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జూలై 27,** ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదేశాల మేరకు గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని గిరిజన గురుకుల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి కౌన్సిలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించినట్లు ఆర్‌సీఓ అరుణకుమారి తెలిపారు.
సోమవారం భద్రాచలంలోని గిరిజన గురుకుల పాఠశాలల్లో ఐదో తరగతి నుంచి తొమ్మిదో తరగతి వరకు బాలికల ప్రవేశాల కోసం నిర్వహించిన కౌన్సిలింగ్ ప్రక్రియను ఆమె పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన గురుకుల పాఠశాలల్లో ఐదో నుంచి తొమ్మిదో తరగతి వరకు ఖాళీగా ఉన్న 336 సీట్ల భర్తీ కోసం కౌన్సిలింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో 94 మంది బాలురు, 247 మంది బాలికలకు ప్రవేశ పరీక్షల్లో సాధించిన మెరిట్ ఆధారంగా నియోజకవర్గాల వారీగా ఖాళీలు ఉన్న పాఠశాలల్లో సీట్లు కేటాయించినట్లు వెల్లడించారు.
కౌన్సిలింగ్‌కు హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడిన అరుణకుమారి, గురుకుల పాఠశాలలో సీటు లభించడం మంచి అవకాశమని, ఎక్కడ సీటు కేటాయించినా తప్పనిసరిగా ప్రవేశం పొందాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో వివిధ గురుకుల పాఠశాలల ప్రిన్సిపాళ్లు మాధవీలత, చైతన్య, హరికృష్ణ, భద్రయ్యతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 25 ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ




**సి.కె. న్యూస్ ప్రతినిధి, వనపర్తి జిల్లా:**
వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., ప్రజల నుంచి నేరుగా 25 ఫిర్యాదులను స్వీకరించారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. భూ వివాదాలు సాధారణంగా సివిల్ స్వభావం కలిగినవని, వాటికి శాశ్వత పరిష్కారం కోర్టు ద్వారానే సాధ్యమని తెలిపారు. భూ వివాదాల పేరుతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, బెదిరింపులు, దౌర్జన్యాలు, మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ప్రజల సమస్యల పరిష్కారంలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి, వేగవంతమైన స్పందనతో పోలీసుశాఖ ప్రజలకు అండగా ఉంటుందని ఎస్పీ తెలిపారు. ప్రజల భద్రత, న్యాయం పోలీసుశాఖ ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు.
ప్రజావాణిలో అందిన 25 ఫిర్యాదుల్లో 18 భూ వివాదాలకు సంబంధించినవి కాగా, ఒకటి భార్యాభర్తల సమస్యకు, ఆరు పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయని పోలీసులు తెలిపారు.

## ధర్మసాగర్ రిజర్వాయర్ సౌత్ కెనాల్ నుండి వ్యవసాయ భూములకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, డి సి సి బి మాజీ చైర్మన్ రవీందర్





**సి.కే న్యూస్ జూలై 27 సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్**
స్థానిక ధర్మసాగర్ రిజర్వాయర్ నీటి విడుదలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, డి సి సి బి మాజీ చైర్మన్ రవీందర్ ప్రారంభంలో టెంకాయలను కొట్టి, పుష్పాలను నీటిలో వెదజల్లి నీటిని విడుదల చేసినారు.
ఎమ్మెల్యే కడెం శ్రీహరి ఎమ్మెల్యే, కె.ఆర్ నాగరాజు ,రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణలోని రైతులందరూ వ్యవసాయం చేసే ప్రతి రైతు, సుభిక్షంగా ఉండాలని, సదుద్దేశంతో రిజర్వాయర్ లోని నీటిని అందివ్వాలి, రైతులు ముఖ్యంగా ఆరుతాడి పంటలు వేసి ఉండాలని ,ఈ జూన్, జూలై మాసంలో నీటి ఎద్దడి బాగా కొరతగా ఉందని, రైతులు వరి నారు అందే విధంగా సాగు చేసుకోవాలని, ఆలోచించాలి .ఈ రిజర్వాయర్ నీరు పది రోజులకు సరిపడా నీరు ఉంటుందని, 10 రోజులు రిజర్వాయర్లో నీరు లేకపోతే కొంత సమయం పడుతుందని, తర్వాత రిజర్వాయర్ నిండగానే మళ్లీ పది రోజులకు నీరు అందిస్తామని, ఈ నీరు ధర్మసాగర్ నుండి, హైలోని ప్రాంతం వరకు విస్తరిస్తుందని, ప్రతి రైతు బిడ్డ దేశానికి వెన్నెముక వంటి వారిని, రైతు లేనిదే రాజ్యం లేదని అన్నారు.
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా ముఖ్య నాయకులు, మండల నాయకులు, వివిధ గ్రామాలకు సంబంధించిన ప్రస్తుత సర్పంచులు, ప్రస్తుత ఉపసర్పంచులు, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపీటీసీలు ,మండల శాఖ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు ,మాజీ కోపరేటివ్ డైరెక్టర్లు వివిధ గ్రామాల వార్డు మెంబర్లు ,నీటిపారుదల ఉన్నత అధికారులు మండలంలోని ప్రభుత్వ ఉన్నత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మణుగూరులో 4.760 కిలోల ఎండు గంజాయి స్వాధీనం...

- ద్విచక్ర వాహనంతో తరలిస్తుండగా ఇద్దరు పట్టివేత..
రూ.2.96 లక్షల విలువైన సొత్తు స్వాధీనం...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,జూలై 27:**
ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 4.760 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఒక వ్యక్తితో పాటు ఓ మైనర్‌ను అదుపులోకి తీసుకుని, ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్ ను స్వాధీనం చేసుకున్నారు.
ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఆర్. కిషన్ ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఎస్ఐ సి.హెచ్. శ్రీహరి రావు ఆధ్వర్యంలో అశ్వాపురం మండలం గొల్లగూడెం గ్రామంలోని సీతారామ కాలువ వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానాస్పదంగా వెళ్తున్న హీరో గ్లామర్ (ఏపీ 24 ఏఎస్ 6802) ద్విచక్ర వాహనాన్ని తనిఖీ చేయగా 4.760 కిలోల ఎండు గంజాయి లభ్యమైంది.
గంజాయిని కలిమెల నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్న జాల సందీప్ (నల్గొండ జిల్లా హనుమాన్‌నగర్ నివాసి)తో పాటు ఒక మైనర్‌ను అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి, ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్ కలిపి మొత్తం రూ.2.96 లక్షల విలువ ఉంటుందని అధికారులు తెలిపారు. అనంతర విచారణ నిమిత్తం కేసు నమోదు చేసి స్వాధీనం చేసిన వస్తువులను మణుగూరు ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించారు.
ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్, కానిస్టేబుళ్లు వీరబాబు, ప్రసన్నకుమార్, తిరుపతి, ఉపేందర్ పాల్గొన్నారు.
మత్తు పదార్థాల సమాచారం ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 1800-425-2523కు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

# భద్రాచలం పరిధిలో 57 లీటర్ల నాటు సారాయి స్వాధీనం...

**నలుగురిపై కేసులు నమోదు.. ద్విచక్ర వాహనం సీజ్...**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 27:** భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 57 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒక ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి, నలుగురిపై కేసులు నమోదు చేశారు.
ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమి రెడ్డి, ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఆర్. కిషన్ ఆదేశాల మేరకు ఖమ్మం ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ చి. శ్రీహరిరావు ఆధ్వర్యంలో అధికారులు తనిఖీలు చేపట్టారు.
చర్ల మండలం కలివేరు గ్రామంలోని సీఆర్పీఎఫ్ క్యాంపు సమీపంలో నిర్వహించిన వాహన తనిఖీల్లో ఓ ద్విచక్ర వాహనంలో తరలిస్తున్న 40 లీటర్ల నాటు సారాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం భద్రాచలం పట్టణంలో నాటు సారాయి విక్రయదారులపై నిర్వహించిన దాడుల్లో మరో 17 లీటర్ల నాటు సారాయితో ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నారు.
స్వాధీనం చేసుకున్న మొత్తం 57 లీటర్ల నాటు సారాయి, ద్విచక్ర వాహనాన్ని తదుపరి చర్యల నిమిత్తం భద్రాచలం ఎక్సైజ్ స్టేషన్‌కు తరలించి, సంబంధిత నిందితులపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.
ఈ తనిఖీల్లో హెడ్ కానిస్టేబుల్ ఖలీల్ అహ్మద్, కానిస్టేబుళ్లు వీరబాబు, ప్రసన్న కుమార్, తిరుపతి, ఉపేందర్ పాల్గొన్నారు.
మత్తు పదార్థాలపై సమాచారం అందించండి
నాటు సారాయి, గంజాయి తదితర మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు టోల్ ఫ్రీ నంబర్ 1800-425-2523కు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.



# కొత్తగూడెం నియోజకవర్గాన్ని మోడల్‌గా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే కూనంనేని.



**సుజాతనగర్‌లో రూ.1.95 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.**

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 27: కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. సుజాతనగర్ మండల పరిధిలోని కార్పొరేషన్ డివిజన్‌లో రూ.1.95 కోట్ల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీలు, మరుగుదొడ్లు, బస్ షెల్టర్ల నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, సుజాతనగర్ కార్పొరేషన్‌లో విలీనమైన తర్వాత మౌలిక వసతుల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చామని తెలిపారు. ప్రతి గ్రామంలో తాగునీరు, వీధిదీపాలు, డ్రైనేజీ వంటి సమస్యలు లేకుండా చర్యలు చేపడుతున్నామని చెప్పారు.

సుజాతనగర్ నుంచి శివాలయం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు నిధులు సమకూర్చామని, మున్సిపల్ సబ్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు దిశగా చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. సింగభూపాలెం చెరువుకట్ట అభివృద్ధికి రూ.5.5 కోట్ల నిధులు మంజూరు కానున్నట్లు వెల్లడించారు.

స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ (న్యాక్) కేంద్రాన్ని మంజూరు చేయించామని, నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపడుతూ, పార్టీలకతీతంగా ప్రతి వర్గానికి సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిధుల కోసం నిరంతరం ప్రయత్నాలు కొనసాగిస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, మున్సిపల్ కమిషనర్ సుజాత, టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ వీరబాబు, కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి, తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపీడీఓ భారతి, ఏఓ నర్మద, విద్యుత్ శాఖ ఏఈ కిషన్, సీపీఐ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించిన వ్యక్తికి రూ.25 వేల జరిమానా

- **అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై చర్యలు**
- **బైండోవర్‌లో ఉన్నవారు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి -- ఇచ్చోడ ఎస్హెచ్ఓ కె నరేష్ కుమార్**




సీ కే న్యూస్ :ఇచ్చోడ మండలం ముక్రా బి గ్రామానికి చెందిన నిందితుడు నైతం సంజీవ్ కుమార్ ౦/శీ సోమ్రావు అనే వ్యక్తి గతంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కేసు నందు నిందితుడుగా ఉన్న సందర్భంలో అతనిని బైండోవర్ చేయడంతో, నిబంధనలు ఉల్లంఘించి మరల అనుమతుల్లేకుండా మద్యం విక్రయిస్తున్న కేసులో పట్టుబడ్డాడు. బైండోవర్ నిబంధనలను ఉల్లంఘించి తిరిగి అదే తరహా నేరానికి పాల్పడినట్లు గుర్తించిన ఇచ్చోడ పోలీసులు అతనిపై చర్యలు చేపట్టి, బైండోవర్ నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి ఇచ్చోడ తహసీల్దార్ (ఎంఆర్ఓ) కార్యాలయానికి నివేదిక పంపారు. దీనిపై విచారణ అనంతరం సంబంధిత నిందితుడికి తహసిల్దార్ రూ.25,000 జరిమానా విధించగా, ఆ మొత్తాన్ని చెల్లించినట్లు ఇచ్చోడ ఎస్హెచ్ఓ కె నరేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, బైండోవర్‌లో ఉన్న వ్యక్తులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, వాటిని ఉల్లంఘించి మళ్లీ నేరాలకు పాల్పడితే జైలు శిక్షతో పాటు భారీ జరిమానా కూడా విధించబడుతుందని హెచ్చరించారు. ప్రజలు శాంతిభద్రతలకు భంగం కలిగించే లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

## కీతవారిగూడెం లో శ్రీ గంగమ్మ తల్లి జాతర ఘనంగా నిర్వహణ

**ముఖ్య అతిథి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బత్తిని శ్రీకాంత్ గౌడ్**



గరిడేపల్లి సికే న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు మండలం పరిధిలో ఉన్నకీతవారిగూడెం గ్రామంలోనిర్వహించిన శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవంభక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథిగా గరిడేపల్లి ఎస్ఐ శ్రీ బత్తినిశ్రీకాంత్ గౌడ్ పాల్గొన్నారు.అనంతరం శ్రీ పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంతో పాటు శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలోప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్ గ్రామ ప్రజలకు జాతర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ సామరస్యంగా, ప్రశాంత వాతావరణంలో జాతరను జరుపుకోవాలని కోరారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, భక్తులు ఘన స్వాగతం పలికారు.

## ఇంటి తాళం పగులగొట్టి నగదు చోరీ చేసిన నిందితుడి అరెస్ట్

సీ కే న్యూస్ :కేసును ఛేదించిన బోథ్ పోలీసులు
నిందితుడి వద్ద నుంచి రూ.5,000 నగదు స్వాధీనం
బోథ్ ఎస్ఐ వి పురుషోత్తం

బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటి తాళం పగులగొట్టి నగదు చోరీ చేసిన నిందితుడిని బోథ్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ వి. పురుషోత్తం తెలిపారు.

ఈ నెల 24వ బోథ్ పట్టణంలోని న్యూ కాలనీలో బాధితురాలు ఇంటికి తాళం వేసి పనికి వెళ్లగా, సాయంత్రం తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టబడినట్లు గమనించింది. మరుసటి రోజు ఇంట్లోని పెట్టెలో దాచిన రూ.5,000 నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, ఈ నెల 26వ తేదీన బోథ్‌లో వ్యక్తిని అదుపులోకి తీసుకొని విచారించారు. విచారణలో నిందితుడు కృష్ణకాంత్ జాధవ్ (25), ౦/శీ రామారావు, వాగ్దారి, నేరడిగొండ మండలం, ప్రస్తుతం బోథ్ అని గుర్తించారు.

తనకు కూలీ పనితో వచ్చే ఆదాయం సరిపోక తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో బాధితురాలి ఇంటి తాళం పగులగొట్టి రూ.5,000 నగదు




చోరీ చేసినట్లు నిందితుడు అంగీకరించాడని ఎస్ఐ తెలిపారు. నిందితుడి వద్ద నుంచి చోరీకి గురైన రూ.5,000 నగదును స్వాధీనం చేసుకుని, అతడిని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

నేరాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని, ప్రజలు తమ ఇళ్లకు బలమైన తాళాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని బోథ్ ఎస్‌హెచ్‌ఓ వి. పురుషోత్తం సూచించారు.

## రైతన్న సంక్షేమం కోసమే జలసిరి పై, గ్రామసభ



- **ఎల్ నీనో ప్రభావంతో వరి సాగుకు బదులుగా ఇతర పంటలు పండించాలి,**
- **సర్పంచ్ రాజ్యలక్ష్మి స్వామి,**

జులై 27 (సీ కే న్యూస్) చేగుంట:సోమవారం చేగుంట మండల్ పోల్లంపల్లి గ్రామంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన తెలంగాణ జలసిరి కార్యక్రమం సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి అధ్యక్షతన నిర్వహించారు,

గ్రామ సభలో సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి, మాట్లాడుతూ వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజలందరూ వ్యవసాయ పనులు కోసం ఆసక్తిగా వరి పంట చేయడానికి ఎక్కువగా ముగ్గు చూపుతున్నారు కాబట్టి

గ్రామ రైతన్నలు ఈసారి రాష్ట్ర ప్రభుత్వం వర్షాలు తక్కువ పడతాయని కరువు ప్రకటించారు కావున రైతులందరూ సొంత వ్యవసాయ భూమిలో ఉన్న బోరుబావి వద్ద బోరు రీఛార్జ్ పంట కుంటను, ప్రతి రైతు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామంలో ప్రతి అక్క చెల్లెలు తడి పొడి చెత్తను వేరుచేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్లో వెయ్యాలి, ప్రతి ఇంటి వద్ద వర్షం నీటిని వృధా చేయకుండా ఇంకుడు గుంత నిర్మించుకొని భూగర్భ జలాలను పెంపొందించుకోవడానికి సహకరించాలి, మన గ్రామంలో నూతనంగా ఊరకుంట పథకాన్ని సద్వినియోగం చేసుకొని పంట పొలాల వద్ద ఊరకుంట వల్ల బోర్లు భూగర్భ జలాలు పెరిగి రైతులందరికీ నష్టం కాకుండా నీటి సరఫరా పెంపొందుతాయి రైతు నష్టపోకుండా ఇది ఒక మంచి మార్గం కాబట్టి

ఈ పథకాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ విబిజి రామ్ జి ఎన్ఆర్ జె ఎస్, ద్వారా పనులు చేపట్టడం జరుగుతుంది, నిర్మాణం చేపట్టడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిధులు కేటాయించడం జరుగుతుంది, దయచేసి వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని గ్రామంలో మహిళలు తడి పొడి చెత్తను వేరు చేయాలని సహకరించగలరని ఈ సంక్షేమ పథకాలను గ్రామంలో ఉన్న ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ గ్రామ అభివృద్ధి ఆదర్శంగా తీర్చిదిద్దుకోవడంలో గ్రామ ప్రజలందరూ ఐక్యత కలిగి ఉండాలని సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మిస్వామి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్ కోరారు,

ఈ కార్యక్రమంలో 2 వార్డు యాట మౌనిక మహిళా సంఘాల సిసి శంకర్. ఏఎన్ఎం నాగమణి, సిఏ రోజా, ఆశా వర్కర్ లక్ష్మి, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కొండి మల్లేష్, పులిమామిడి రాజు బుల్లి మల్లేష్ యాట సత్యం, మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన వ్యాపార రంగంలో రాణించాలి

- **బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**
- **కొత్తూరులో నూతన బ్యాటరీ షోరూమ్ ప్రారంభించిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**

షాద్నగర్ నియోజకవర్గశీ సి కె న్యూస్ ప్రతినిధి జులై 27

రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని యువత స్వశక్తితో వ్యాపార రంగంలో అడుగుపెట్టి నైపుణ్యాలను పెంపొందించుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతూ దేశ ఆర్థికాభివృద్ధిలో భాగస్వాములు కావాలని బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండల కేంద్రంలోని పెంజెర్ల రోడ్ లో కొత్తూరు మండల బిజెపి మాజీ అధ్యక్షులు మల్ రెడ్డి మహేందర్ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాటరీ షోరూమ్ ను బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పూజా కార్యక్రమం నిర్వహించి యజమాని మల్ రెడ్డి మహేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన పరికరాలను అందజేస్తూ వారి ప్రశంసలు పొందాలని, వ్యాపారంలో ఆర్థిక అభివృద్ధి సాధించి పలువురు యువతకు ఉపాధి కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు అత్తాపురం మహేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, బాల్ శివ రెడ్డి, పుల్లా రెడ్డి,ఎమ్మే ప్రవీణ్, నరసింహ యాదవ్,నందిగామ,నరసింహ,ఎమ్మేబాలరాజ్,ఎమ్మే,శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.




# స్నేహ బంధం... మానవత్వం

- **తోటి కానిస్టేబుల్ కుటుంబానికి 1.49 లక్షల సాయం.**
- **తోటి మిత్రుడికి తోడుగా: ‘2007 బ్యాచ్’ పోలీసుల ఉదారత!**
- **ఆపదలో ఆదుకున్న స్నేహం: దివంగత కానిస్టేబుల్ కుటుంబానికి పోలీసుల బాసట.**



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి జూలై 27,విధి నిర్వహణలోనే కాకుండా తోటి ఉద్యోగి కష్టంలోనూ తామున్నామంటూ 2007 విడత (బ్యాచ్) ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) పోలీసు సిబ్బంది తమ ఉదారతను చాటుకున్నారు. టేకులపల్లి మండలం, కుంటల గ్రామానికి చెందిన తొలం నాగేశ్వరరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జిల్లా ఏఆర్ కానిస్టేబుల్‌గా సేవలందిస్తూ, నెల రోజుల క్రితం తీవ్ర అనారోగ్య సమస్యలతో అకస్మాత్తుగా కన్నుమూశారు.

ఈ విషాద వార్త తెలుసుకున్న ఆయన సహచరులు, 2007 విడతకు చెందిన తోటి కానిస్టేబుళ్లు వెంటనే స్పందించారు. నాగేశ్వరరావు కుటుంబానికి బాసటగా నిలవాలనే సంకల్పంతో తమ విడత సభ్యులందరి నుండి విరాళాలు సేకరించి, ?1,49,000/- (లక్షా నలభై తొమ్మిది వేల రూపాయల) ఆర్థిక సహాయాన్ని మృతుని కుటుంబ సభ్యులకు నేరుగా అందజేశారు. ఈ సందర్భంగా తోటి మిత్రులు మాట్లాడుతూ... “నాగేశ్వరరావు కర్తవ్య నిష్ట కలిగిన పోలీసు అధికారి మాత్రమే కాకుండా మంచి మనసున్న వ్యక్తి. ఆయన అకాల మరణం మా అందరికీ తీరని లోటు. ఎంత డబ్బు ఇచ్చినప్పటికీ ఆయన లోటును పూర్చలేము, కానీ వారి కుటుంబానికి మేమున్నామనే ధైర్యాన్ని ఇవ్వడానికే ఈ చిన్న సహాయం చేశాం” అని భావోద్వేగంతో తెలిపారు.

ఆపదలో ఉన్న మిత్రుని కుటుంబాన్ని ఆదుకోవడానికి ముందుకు వచ్చిన 2007 విడత మిత్రుల మానవతా దృక్పథాన్ని, బాధ్యతాయుతమైన ప్రవర్తనను జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్థానికులు విశేషంగా కొనియాడారు.

ఈ కార్యక్రమంలో 2007 విడత మిత్రులు ఎం. చంద్రశేఖర్, శామ్, లక్ష్మణ్ స్వామి, వెంకటేశ్వర్లు, రామారావు, రమేష్, గోపాల్, శేఖర్ లతో పాటు సూర్యాపేట జిల్లా నుండి ప్రత్యేకంగా వచ్చిన కే. నాగరాజు, టీ. మధు మోహన్ ఇతర తోటి సిబ్బంది పాల్గొన్నారు.

## జాడి యుగేందర్ గారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు - ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు..

- **జాడి యుగేందర్ గారి భౌతిక కాయానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు...**
- **కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి ఘన నివాళులు అర్పించారు...**
- **పార్టీ కోసం జాడి యుగేందర్ గారు చేసిన సేవలు చిరస్మరణీయం...**
- **వారి కుటుంబానికి మంత్రి సీతక్క మరియు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటాం...**



సికే న్యూస్ ప్రతినిధి దుర్గం మురళి గోవిందరావుపేట మండలం పస్రా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాడి యుగేందర్ గారు అనారోగ్యంతో కన్నుమూయడం తీవ్ర విషాదకరం. వారి భౌతిక కాయానికి ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాడి యుగేందర్ గారు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేసిన నిబద్ధత కలిగిన నాయకుడని కొనియాడారు. పార్టీ సిద్ధాంతాల పట్ల వారి విశ్వాసం, ప్రజల పట్ల వారి సేవాభావం ఎప్పటికీ మరువలేనివని పేర్కొన్నారు. యుగేందర్ గారి మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, వారి సేవలు పార్టీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఎనలేని సేవలు అందించిన యుగేందర్ గారి భౌతికకాయానికి కాంగ్రెస్ జెండాను కప్పి ఘన నివాళులు అర్పించారు. అలాగే ఈ క్లిష్ట సమయంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క గారు, తాను యుగేందర్ గారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. జాడి యుగేందర్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ గారితో పాటుగా మండలంలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు అంతిమ వీడ్కోలు అందించి, కన్నీటి పర్యంతమయ్యారు.

## నీటి వనరుల సంరక్షణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

- కొత్తూరు ఎంపీడీవో అరుంధతి,
- గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి,
- పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో జలసరి గ్రామసభ,




**,షాద్ నగర్ నియోజకవర్గ సి.కే న్యూస్ ప్రతినిధి,జూలై 27:**మండల పరిధిలోని పెంజర్ల గ్రామంలో జలసిరి కార్యక్రమంలో భాగంగా జలసిరి గ్రామసభ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎంపీడీవో అరుంధతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా

గ్రామంలో నీటి వనరుల సంరక్షణ నీటి సద్వినియోగం వర్షపు నీటి సంరక్షణ భూగర్భ జలాల పెంపు గ్రామ పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు ఈ సందర్భంగా ఎంపీడీవో అరుంధతి మాట్లాడుతూ నీరు ప్రతి ఒక్కరి జీవితానికి అత్యంత అవసరమైన వనరు అని భవిష్యత్ తరాలకు నీటి కొరత లేకుండా ఇప్పటి నుంచే నీటి వనరులను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు వర్షపు నీటిని ఒడిసిపట్టడం నీటి వృథాను అరికట్టడం గ్రామంలోని చెరువులు కుంటలు ఇతర నీటి వనరులను పరిరక్షించడం ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవచ్చని సూచించారు గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు

గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ మాట్లాడుతూ పెంజర్ల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు గ్రామ పంచాయతీ నిరంతరం కృషి చేస్తోందన్నారు గ్రామంలో నీటి సంరక్షణకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు నీటి సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గ్రామ ప్రజల సహకారంతో పెంజర్లను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు

జలసిరి గ్రామసభలో గ్రామంలో ఉన్న నీటి సమస్యలు తాగునీటి లభ్యత నీటి వనరుల పరిరక్షణ వర్షపు నీటి వినియోగం పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై గ్రామస్థుల అభిప్రాయాలను సేకరించారు గ్రామంలో అవసరమైన అభివృద్ధి పనులను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను గ్రామస్థులు కోరారు ప్రజలు తమ సమస్యలను గ్రామసభలో అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వాటి పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందని అధికారులు తెలిపారు

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మామిడి శంతన్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి గౌస్,వార్డు సభ్యులు మామిడి భారతమ్మ,కాటం రామాదేవి, ఆర్.రాములు,కమ్మరి వేదాంతాచారి, మై బుజ్జి, అర్బాస్,మామిడి రాజేందర్ రెడ్డి,ఆకులపల్లి సహదేవ్ అంగన్‌వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్లు మహిళా సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

## స్త్రీ నిధిలో పక్కదారిలిపట్టిన లక్షలులిఅక్రమాలు..

**జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవర్**



**సూర్యాపేట జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి సందీప్ నాయక్ గుగులోతు.**

విచారణలో వెలుగులోకి

వివోఏ తొలగింపు .. ఆఫీస్ బేరర్లపైనా భర్తరఫ్

డీపీఎం బెనర్జీ పై క్రమశిక్షణ చర్యలకు కలెక్టర్ ఆదేశం

మహిళా సంఘాల సభ్యులకు అండగా ఉండాల్సిన స్త్రీ నిధి నిధులు పక్కదారి పట్టాయి. సభ్యులు కష్టపడి కట్టిన వాయిదా డబ్బులను విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ తన సొంతానికి వాడుకున్నాడు. ఈ భారీ అవకతవకలు కలెక్టర్ గ్రీవెన్స్ విచారణలో బయటపడటంతో నిందితుడైన వీఓఏపై వేటు పడింది. తుంగతుర్తి మండలం గానుగబండ గ్రామ సమాఖ్యలో అక్రమాలకు పాల్పడినట్లు తేలింది. గానుగబండ గ్రామ సమాఖ్యలో 2022లో స్త్రీ నిధి రుణాలు మంజూరయ్యాయి. సభ్యులు తమ నెలవారీ వాయిదాలను క్రమం తప్పకుండా వీఓఏ సైదులుకు చెల్లిస్తున్నారు. అయితే, సైదులు ఆ డబ్బును పూర్తిగా స్త్రీ నిధి ఖాతాలో జమ చేయకుండా సొంతనికి వాడుకున్నారు. సభ్యుల నుంచి ముందస్తు వాయిదాల పేరుతో భారీగా వసూలు చేసి, బ్యాంకు రికార్డుల్లో మాత్రం కనీస మొత్తమే చెల్లిస్తూ మిగతా సొమ్మును స్వాహా చేశాడు. నిబంధనల ప్రకారం వీఓఏలు ఎలాంటి ఆర్థిక లావాదేవీలు చేయకూడదని రూల్ ఉన్నప్పటికీ, ఇక్కడ ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ఈ అక్రమాలపై ప్రజావాణిలో ఫిర్యాదులు రావడంతో స్త్రీ నిధి రీజినల్ మేనేజర్ శివప్రసాద్ ఈ ఏడాది మార్చిలో ఎంక్వయిరీ చేశారు. ఈ విచారణలో వీఓఏ సైదులు అక్రమాలకు పాల్పడినట్లు నిర్ధారణ కావడంతో, అతను స్వాహా చేసిన రూ. 14,54,000 తిరిగి స్త్రీ నిధి ఖాతాలో రీపేమెంట్ చేయించారు. కేవలం వీఓఏ మాత్రమే కాకుండా, ప్రస్తుతం ఉన్న ఆఫీస్ బేరర్లు కూడా ఈ ఆక్రమలలో సహకరించినట్లు విచారణలో తేలింది. వీఓఏ నిధులు దారి మళ్లిస్తున్నా పట్టించుకోకపోవడం, విచారణ సమయంలో సరిగ్గా స్పందించకపోవడంతో వారిపై కూడా కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థిక అవకతవకలకు పాల్పడిన వీఓఏ సైదులును తక్షణమే విధుల నుంచి తొలగించాలని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ఆఫీస్ బేరర్లను కూడా ఆ పదవుల నుంచి తీసేయాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

డిఆర్డిఓ పిడి సన్యాసయ్య ను చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు.

# సిద్దాపూర్ డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా జేఏసీ సమరశంఖం

- అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలను ఏకతాటిపైకి తీసుకొచ్చిన పోరాట కమిటీ
- జీవో 641 రద్దు చేసే వరకు ఉద్యమం కొనసాగిస్తాం
- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎమ్మెస్ సత్యనారాయణ




**షాద్ నగర్ నియోజకవర్గ సి కే న్యూస్ ప్రతినిధి,జులై 27:** రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం సిద్దాపూర్ గ్రామంలో ప్రతిపాదించిన డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా ఉద్యమం మరింత ఉధృతమవుతోంది సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించిన తొలి సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం,సీపీఐతో పాటు కార్మిక, ఉద్యోగ ఉపాధ్యాయ విద్యార్థి యువజన ప్రజా సంఘాల నాయకులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**జీవో 641 రద్దు చేయాలని డిమాండ్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిద్దాపూర్ గ్రామంలో ఎకో పార్క్ పేరుతో డంపింగ్ యార్డు ఏర్పాటు చేసేందుకు జూలై 2న జీవో 641ను తీసుకువచ్చిందని జేఏసీ నాయకులు తెలిపారు జీవో జారీకి ముందే సిద్దాపూర్ గ్రామ ప్రజలు డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా ఉద్యమానికి శ్రీకారం చుట్టి, పెద్ద ఎత్తున చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహించారని పేర్కొన్నారు గతంలో ప్రస్తుత ఎమ్మెల్యే శంకరయ్య డంపింగ్ యార్డును రానివ్వబోమని హామీ ఇచ్చారని అయితే ఆయన హామీ ఇచ్చిన వారం రోజులకే జీవో రావడంతో ప్రజలు తీవ్ర అసంతృప్తికి గురయ్యారని జేఏసీ నాయకులు ఆరోపించారు ఈ నేపథ్యంలో జీవో 641ను రద్దు చేసే వరకు ప్రత్యక్ష కార్యాచరణ రూపొందించి ప్రజా ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలను ఏకతాటిపైకి తీసుకువస్తూ సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**డంపింగ్ యార్డుతో ప్రజలకు తీవ్ర నష్టం: జేఏసీ**

జేఏసీ చైర్మన్ రాంబల్ నాయక్ అధ్యక్షతన జరిగిన తొలి సమావేశంలో నాయకులు గ్రామ ప్రజలకు డంపింగ్ యార్డు వల్ల కలిగే దుష్ప్రభావాలను వివరించారు డంపింగ్ యార్డు ఏర్పాటుతో పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు చెరువులు కుంటలు భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు జేఏసీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో చేపట్టే ప్రతి కార్యక్రమంలో గ్రామ ప్రజలు భాగస్వాములై ఐక్యంగా పోరాడాలని నాయకులు పిలుపునిచ్చారు జీవో 641 రద్దు అయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

**ప్రజల కోసం చేపట్టే ప్రతి కార్యక్రమానికి అండగా ఉంటా: అంజయ్య యాదవ్**

సమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో పారిశ్రామిక రంగానికి పెద్దపీట వేస్తూ పరిశ్రమల ఏర్పాటుకు భూములు సమీకరించామని ప్రస్తుత ప్రభుత్వం అదే ప్రాంతాన్ని డంపింగ్ యార్డు కోసం కేటాయించడం దారుణమని అన్నారు

ప్రజల కోసం పనిచేసే ప్రజా సంఘాలు జేఏసీ నాయకులు ఏ కార్యక్రమం చేపట్టినా వారి వెంట నడుస్తానని హామీ ఇచ్చారు డంపింగ్ యార్డు ఏర్పాటైతే సిద్దాపూర్ పరిసర ప్రాంతాల్లోని చెరువులు కుంటలు భూగర్భ జలాలు పూర్తిగా కలుషితమై ప్రజల జీవనం అస్తవ్యస్తంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు చేపట్టిన ఈ పోరాటంలో విజయం సాధించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు.

**జేఏసీ వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

అనంతరం సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ రూపొందించిన వాల్ పోస్టర్‌ను నాయకులు ఆవిష్కరించారు రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత విస్తృతం చేసి అన్ని వర్గాల ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యాచరణ రూపొందిస్తామని జేఏసీ నాయకులు తెలిపారు పెద్ద సంఖ్యలో పాల్గొన్న నాయకులు ఈ కార్యక్రమంలో సిద్దాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ రాంబల్ నాయక్, కన్వీనర్ పినపాక ప్రభాకర్, సలహాదారులు వంగూరి గంగిరెడ్డి, అబ్దుల్ రబ్ జామి,రాజవరప్రసాద్, కో–చైర్మన్లు దొడ్డి శ్రీనివాస్,ఎమ్మె సత్యనారాయణ,బొజ్జా శ్రీనివాస్ రెడ్డి, వడ్డె బాలయ్య,రజిత నాయక్,బుద్దల జంగయ్య, ఈశ్వర్ నాయక్, రవీంద్రనాథ్,టి.జి.శ్రీనివాస్,అర్జున్, శ్రీకాంత్,ఆకాశ్ నాయక్,పెంటనోళ్ల నర్సింహ,బచ్యా నాయక్ తదితరులు పాల్గొన్నారు అలాగే వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లెల వెంకట్ రెడ్డి,ఈట గణేష్, వంకాయల నారాయణ రెడ్డి,కోస్గి శ్రీనివాస్, దేవేందర్ యాదవ్,ఎస్బి పల్లి ఉప సర్పంచ్ సున్నాల గణేష్,కడాల శ్రీశైలం,సర్పంచ్ రవీందర్‌తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు,మాజీ సర్పంచులు,కౌన్సిలర్లు,శ్రీనివాస్, కుమ్మరిగూడ పాండు,ఎమ్మె అజయ్,ఎమ్మె మల్లయ్య, నాయకులు,కార్యకర్తలు,ప్రజా సంఘాల ప్రతినిధులు,సిద్దాపూర్ గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# షాద్‌నగర్ చౌరస్తా విస్తీర్ణ పనులు ప్రారంభం

- ఎన్నాళ్లో వేచిన ఉదయం ఈనాడే మొదలైంది..
- సాధించారు గురూ.. షాద్‌నగర్ చౌరస్తా విస్తరణ షురూ..
- పరిగి రోడ్డు పోచమ్మ ఆలయం నుంచి ప్రారంభమైన విస్తరణ పనులు
- షాద్‌నగర్ ఆర్డీవో, ఏసీపీ, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో నేతృత్వంలో ఆక్రమణల తొలగింపు
- తొలివిడతగా రోడ్డుకు ఇరువైపులా 50 అడుగుల పరిధిలో ఆక్రమణలు తొలగింపు
- స్వచ్ఛందంగా సహకరిస్తున్న వ్యాపారులు..
- మరికొందరు సమయం ఇవ్వాలని విజ్ఞప్తి
- చౌరస్తా విస్తరణతో వాహనదారుల్లో హర్షం



**షాద్‌నగర్ నియోజకవర్గ సి కె న్యూస్ ప్రతినిధి జులై 27 :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణం మెయిన్ చౌరస్తా ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న షాద్‌నగర్ పట్టణ చౌరస్తా విస్తరణకు ఎట్టకేలకు శ్రీకారం చుట్టారు. వాహనదారుల నిరీక్షణకు తెరపడగా.. రహదారి విస్తరణ కోసం పోరాటం చేసిన ప్రతి ఒక్కరి కాంక్ష నెరవేరినట్లయింది. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో చౌరస్తా విస్తరణ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. ఆర్డీవో సరిత, ఏసీపీ లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్ సునీతారెడ్డి, మండల తహసిల్దార్ నాగయ్య, సిఐ సీతారాం ఆధ్వర్యంలో అధికారులు, పోలీసులు కలిసి విస్తరణ పనులను చేపట్టారు. మున్సిపల్, పోలీసు, రెవెన్యూ, విద్యుత్తు, ఆర్ అండ్ బి తదితర శాఖలకు చెందిన అధికారులు ఈ కూల్చివేతల కార్యక్రమంలో పాల్గొంటున్నారు. స్థానిక పరిగి రోడ్డులోని పోచమ్మ ఆలయం నుంచి విస్తరణ పనులను ప్రారంభించారు. జేసీబీల సహాయంతో రోడ్డుకు ఇరువైపులా 50 అడుగుల పరిధిలో ఉన్న ఆక్రమణలను తొలగించే ప్రక్రియను అధికారులు చేపట్టారు. పట్టణంలోని నలువైపులా ఉన్న ఆక్రమణలను దశలవారీగా తొలగిస్తూ.. చివరగా ప్రధాన పట్టణ కూడలిలోని ఆక్రమణలను కూడా తొలగించి చౌరస్తాను విస్తరించాలనే లక్ష్యంతో అధికారులు ముందుకు సాగుతున్నారు. విస్తరణ పనులకు శ్రీకారం చుట్టడంతో పలువురు వ్యాపారులు స్వచ్ఛందంగా సహకరిస్తూ తమ దుకాణాల ముందు ఉన్న ఆక్రమణలను తొలగించుకుంటున్నారు. అయితే మరికొందరు వ్యాపారులు తమకు కొంత సమయం ఇవ్వాలని అధికారులను కోరుతున్నారు. అందరి సహకారంతో విస్తరణ పనులను పూర్తిచేయాలని అధికారులు భావిస్తున్నారు.

మరోవైపు చౌరస్తా విస్తరణ పనులు ప్రారంభం కావడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న తమ కల ఇప్పుడు నెరవేరుతోందని, చౌరస్తా విస్తరణ పూర్తయితే పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు రోడ్డు ప్రమాదాలు కూడా తగ్గే అవకాశం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.

**ఈనాటి లక్ష్యం.. ఏనాటిదో..**

షాద్‌నగర్ పట్టణ కూడలిని విస్తరించాలనే లక్ష్యం ఈనాటిది కాదు. షాద్‌నగర్ జాతీయ రహదారి బైపాస్ ఏర్పాటు చేసినప్పటి నుంచే పట్టణ కూడలి విస్తరణపై ప్రతిపాదనలు ఉన్నాయి. గతంలో ఎమ్మెల్యే శంకర్రావు పట్టణ కూడలి విస్తరణతో పాటు పట్టణం మీదుగా ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రతిపాదనలు చేసినప్పటికీ, అప్పట్లో వ్యాపారులు అంగీకరించకపోవడంతో ఆ ప్రతిపాదనలు ముందుకు సాగలేదు. అనంతరం గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కూడా కొత్తూరు నుంచి షాద్‌నగర్ వరకు పాత జాతీయ రహదారి విస్తరణ సమయంలో పట్టణ కూడలి విస్తరణ ప్రతిపాదనను తెచ్చారు. అయితే వ్యాపారుల అభ్యంతరాలతో ఆ ప్రతిపాదన కూడా కార్యరూపం దాల్చలేదు. పట్టణ కూడలి నుంచి అన్నారం వరకు రహదారి పనులు పూర్తికాకపోవడానికి కూడా ఈ సమస్య ఒక కారణంగా మారింది.

వీర్లపల్లి శంకర్ ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన అనంతరం పాత జాతీయ రహదారి విస్తరణతో పాటు పట్టణ కూడలి విస్తరణకు కూడా ప్రతిపాదనలు తీసుకొచ్చారు. అయితే దాదాపు ఏడాదిన్నర కాలంగా ఈ ప్రతిపాదన కొనసాగుతున్నప్పటికీ వ్యాపారుల అభ్యంతరాలు, ఒత్తిళ్ల కారణంగా పనులు ముందుకు సాగలేదు.

ఇటీవల కాలంలో పట్టణ కూడలిలో చోటుచేసుకున్న వరుస రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యల నేపథ్యంలో వాహనదారుల నుంచి చౌరస్తా విస్తరణకు డిమాండ్లు పెరిగాయి. పలువురు వాహనదారులు, ప్రజలు ఆందోళనలు కూడా నిర్వహించారు. దీంతో ఎట్టి పరిస్థితుల్లోనైనా చౌరస్తా విస్తరణ చేపట్టాలని అధికారులు, ప్రజాప్రతినిధులు నిర్ణయించారు. ఇటీవల ఆర్డీవో సరిత మున్సిపాలిటీలో నిర్వహించిన సమావేశంలో విస్తరణకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకోవడంతో సమస్య ఒక కొలిక్కి వచ్చింది.

తాజాగా సోమవారం విస్తరణ పనులు ప్రారంభం కావడంతో ఈసారి చౌరస్తా విస్తరణ కార్యక్రమం విజయవంతంగా పూర్తవుతుందనే నమ్మకం వాహనదారులు, పట్టణ ప్రజల్లో వ్యక్తమవుతోంది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పట్టణ కూడలి విస్తరణ పూర్తయితే షాద్‌నగర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు..

# జలసిరి గ్రామసభలో నీటి సంరక్షణపై చర్చ.

**వ్యవసాయ కుంటలు, బోర్‌వెల్ రీఛార్జ్ కుంటలు, కమ్యూనిటీ ఇంకుడు కుంటల ఏర్పాటుపై అవగాహన.**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలంలోని తిరుమలాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం జలసిరి కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభకు ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు హాజరై నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, వ్యవసాయాభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వ్యవసాయ కుంటలు, బోర్‌వెల్ రీఛార్జ్ కుంటలు, కమ్యూనిటీ ఇంకుడు కుంటల నిర్మాణం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసి భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు రైతులకు సాగునీటి సమస్యలను తగ్గించవచ్చని వివరించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ప్రతి గ్రామస్థుడు నీటి సంరక్షణలో భాగస్వామి కావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడేందుకు జలసిరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఉమారాణి, గోగుల నరసింహారావు, బండి సైదులు, మడిపల్లి నారాయణ, మడిపల్లి సైదులు, మరీదు మధు, భూపతి రావు, మరీదు రాము, చింతల రామకృష్ణ, గోదా ప్రసాద్, గ్రామపంచాయతీ సిబ్బంది, రైతులు, గ్రామ పెద్దలు, యువత, గ్రామస్థులు పాల్గొన్నారు.



